# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 26 డిసెంబర్ 2023 9 పేజీలు


## వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

సూర్య వేములవాడ టౌన్





(వివరాలు 2లో)

# పోలీసుల వైఫల్యమా...? దొంగల నైపుణ్యమా...?

## - జగిత్యాలలో వరుస దొంగతనాలు - ఆందోళనలో ప్రజలు

సూర్య జగిత్యాల

జగిత్యాల పట్టణంలో దొంగలు హల్చల్ చేస్తున్నారు. ఒక్కో రాత్రి 4 నుండి 5 ఇండ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నారు. అర్ధరాత్రుల్లు తాళాలు వేసి ఉన్న ఇండ్లలో చొరబడి నగదు, నగలు ఎత్తుకెళ్తున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం నలుమూలల పోలీసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. దీంతో పాటు దాదాపు అన్ని వ్యాపార సముదాయాలు, కొన్ని దుకాణాలు, కొందరు గృహ యజమానులు సీసీ కెమెరాలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం జగిత్యాలలో అనుమానస్పద వ్యక్తుల కదలికలు అణువణువునా రికార్డు అయ్యే సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. మరోవైపు పోలీసులు అర్ధరాత్రి వీధి వీధినా పెట్రోలింగ్ చేస్తూ అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించి వదిలి పెడుతుంటారు. అయితే ఇంత నిఘా ఉన్నప్పటికీ జగిత్యాలలో వరుస దొంగతనాలు జరగడం (మిగతా 2లో)







## సింగరేణి కార్మికుల సొంత ఇంటి కలను నిజం చేస్తాం

### - రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



సూర్య, సెంటినరీ కాలనీ

సింగరేణి సంస్థ లో పనిచేసే కార్మికుల సొంత ఇంటి కలను నిజం చేస్తామని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో, అడ్రియాల గనిలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్టీయూసీ యూనియన్ ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని మాట్లాడి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సింగరేణి కార్మికుల సొంత ఇంటి కలను నిజం చేస్తామని, నూతన అండర్ గ్రౌండ్ బొగ్గు గనులను ఏర్పాటు చేసి డిపెండెంట్ కార్మికులకు డబ్బులు ఖర్చు కాకుండా ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తాం అని, కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం చేస్తాం అని, ఎల్లవేళలా సింగరేణి కార్మికులకు అండగా ఉంటామని తెలిపారు. గడియారం గుర్తుపై ఓటు వేసి ఐఎన్టియుసి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని సింగరేణి సంస్థ ఉద్యోగులను, మహిళలను కోరారు. అనంతరం 50 మంది ఈపీ ఆపరేటర్లు, టెక్నీషియన్లు, డ్రైవర్లు, జనరల్ మజ్దూర్ కార్మికులు మంత్రి సమక్షంలో ఐఎన్టీయూసీ లోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ బి. జనక్ ప్రసాద్, ఐఎన్టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు కోట (మిగతా 2లో)

## ఆరు గ్యారంటీల అమలుకు నిధులెలా సమకూరుస్తారు?

### - హామీలకు దరఖాస్తులు సరే... కొత్త రేషన్ కార్డులేవి?
### - ముస్లిం దేశాలే నిషేధించిన తబ్లిక్ జమాతేకు నిధులెట్లా ఇస్తారు?
### - బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



తెలంగాణ ప్రభుత్వం 6 లక్షల 75 కోట్ల రూపాయల అప్పుల్లో మునిగి ఉంది. జీతాలివ్వలేని పరిస్థితుల్లో ఉంది. అయినా 6 గ్యారంటీలంటూ కాంగ్రెస్ హామీలిచ్చింది. అసలు అప్పులను ఎట్లా తీరుస్తారు? 6 గ్యారంటీల అమలుకు నిధులెక్కడి నుండి తీసుకొస్తారు? మీ ప్రణాళిక ఏమిటి? సంపదను ఏ విధంగా సృష్టిస్తారు? అప్పుల ఊబిలో చిక్కుకున్న తెలంగాణను ఎట్లా గట్టెక్కిస్తారో ప్రజలకు వివరించాలి? ఈ విషయంలో ప్రజల్లో అనేక సందేహాలున్నాయి? వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ (మిగతా 2లో)

## ధర్మారం సబ్ స్టేషన్ ప్రారంభం ఎప్పుడో?

### - పనులు పూర్తయి ఏడాది.... - ప్రారంభానికి ఇంకెన్నేళ్ళో?
### - లో ఓల్టేజీ సమస్యతో రైతుల ఇక్కట్లు
### - ప్రారంభానికి నోచుకోని ధర్మారం విద్యుత్ సబ్ స్టేషన్

సూర్యకోనరావుపేట



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలనే ఉద్దేశ్యంతో రాజన్నసిరిసిల్లా జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో కోటి 25 లక్షలతో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను నిర్మించింది.కానీ అధికారుల అలసత్వం... పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఏడాది కాలంగా సబ్ స్టేషన్ ప్రారంభానికి నోచుకోవడంలేదు. 2020 ఫిబ్రవరీ 6న ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పనులను ప్రారంభించారు.పనులు పూర్తయ్యి ఎడాది గడుస్తున్న ఎన్పీడీసీఎల్ అధికారులు ప్రారంభానికి ఏర్పాట్లు చేయడంలేదు.దీంతో పలు గ్రామాలకు లోఓల్టేజీ సమస్యలు తప్పడం లేదు.గతంలో ధర్మారం గ్రామానికి రెండు సార్లు సబ్ స్టేషన్ మంజూరైన అప్పటి (మిగతా 2లో)

# ఆరు గ్యారంటీల అమలుకు నిధులెలా సమకూరుస్తారు?

(మొదటి పేజి తరువాయి)

ప్రభుత్వంపై ఉందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు.మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి జయంతిని పురస్కరించుకుని జిల్లా పార్టీ కార్యాలయంలో సుపరిపాలన దినోత్స వం నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్ పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. వాజ్ పేయి దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం విలేఖరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలోని ప్రధానమైన 6 హామీలను అమలు చేసేందుకు దరఖాస్తులను స్వీకరణకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించడాన్ని ఎంపీ బండి సంజయ్ కుమార్ స్వాగతించారు. అయితే తెల్ల రేషన్ కార్డే అందుకు ప్రధాన అర్హతగా పేర్కొనడం పట్ల సందేహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత పదేళ్లుగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. ఇప్పటికే 10 లక్షల కుటుంబాలు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ఇంకా లక్షలాది కుటుంబాలు కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునేందుకు వేచి చూస్తున్నారు. వాళ్లందరికీ ఏ విధంగా న్యాయం చేస్తారు"అని ప్రశ్నించారు. తక్షణమే కొత్త రేషన్ కార్డుల మంజూరుకు దరఖాస్తులను ఆహ్వానించాలని కోరారు. దీంతోపాటు రాజకీయాలకు అతీతంగా నిజమైన లబ్దిదారులను గుర్తించి 6 పథకాలను అమలు చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని సూ చించారు. దేశాన్ని అర్థశతాబ్దానికిపైగా పాలించిన కాంగ్రెస్ నేతల పాలనలో ప్రభుత్వం లబ్దిదారులకు రూపాయి విడుదల చేస్తే అందులో 15 పైసలు మాత్రమే వారికి అందేది. మిగిలిన పైసలన్నీ దళారుల చేతుల్లోకి వెళ్లేవని నాటి ప్రధాని రాజీవ్ గాంధీజే ఒప్పుకున్న కఠోర సత్యం. పాలనలో అవినీతికి పూర్తిగా అడ్డుకట్ట వేయాలని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నేరుగా లబ్దిదారులకు అందజే యాలనే మహా సంకల్పంతో జీరో బ్యాలెన్స్ తో కొట్లాది మంది పేదలకు బ్యాంకు అకౌంట్లను తెరిపించిన ప్రజలకు నేరుగా వారి ఖాతాల్లోకే నగదు బదిలీ చేస్తున్న గొప్ప నాయకుడు మోదీ అని అన్నారు. ఈరోజు గ్యాస్ సబ్సిడీ, కిసాన్ సమ్మాన్ నిధి, పెన్షన్లు సహా అనేక నగదు బదిలీ పథకాలన్నీ దళారుల ప్రమేయం లేకుండా నేరుగా పేదల ఖాతాల్లోకి పడుతున్నాయంటే అది మోదీగారి చలువే. 2 వందల 25 కోట్లకుపైగా కరోనా డోసులతో దేశ ప్రజల ప్రాణాలను కాపాడిన ప్రాణదాత మోదీగారు. అలాంటి వ్యక్తి మళ్లీ ప్రధాని కావడం ఈ దేశానికి అవసరం అందుకే రాబోయే ఎన్నికల్లో బీజేపీకి భారీ మెజారిటీ అందించి ముచ్చటగా మూడోసారి మోదీని ప్రధానిని చేద్దాం ఈ దేశ ప్రగతిలో భాగస్వాములం అవుదమని అన్నారు.శ్వేత పత్రం స్వేద పత్రం అంటు అక్షరాలు మార్చి ఒకరికొకరు పత్రాలు రిలీజ్ చేసుకుంటున్నరు. నేనడుగుతున్నా 50 లక్షల కోట్ల ఆస్తులు సృష్టిస్తే తెలంగాణలో 6.75 లక్షల కోట్ల అప్పులు ఎట్లా చేశారు? భూములెందుకు అమ్ముకున్నడు? జీతాలెందుకు ఇవ్వలేపోయిండు? బహుశా కేసీఆర్ కుటుంబమే తెలంగాణను అడ్డుపెట్టుకుని 50 లక్షల కోట్ల ఆస్తులు సంపాదించుకుని విదేశాల్లో పెట్టుబడులు పెట్టుకున్నట్లున్నరు అని అన్నారు.ముస్లిం దేశాలే నిషేధించిన తబ్లిక్ జమాతే సంస్థ సమావేశాలకు ప్రభుత్వం నిధులెట్లా విడుదల చేస్తుంది? దీనివల్ల ముస్లిం పేద సమాజానికి ఏమైనా ఉపయోగం ఉందా? ఉగ్రవాదులను తయారు చేయడంతో పాటు బలవంతపు మతమార్పిళ్లకు పాల్పడే సంస్థ తబ్లిక్ జమాతే సంస్థకు నిధులివ్వడం వెనుక ఉద్దేశమేందో ప్రభుత్వం స్పష్టం చేయాలి అని అన్నారు.స్మార్ట్ సిటీలో 130 కోట్ల రూపాయల నిధుల గోల్ మాల్ పై స్పందిస్తూ మేం ఎప్పటి నుండో ఆరోపిస్తున్నాం. నాటి రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరపలేదు. ఇప్పటికైనా స్పందించి నందుకు సంతోషం. దీనిపై బీజేపీ పక్షాన పోరాడుతాం అక్రమాలకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకునేదాకా ఉద్యమిస్తమని అన్నారు.

# ధర్మారం సబ్ స్టేషన్ ప్రారంభం ఎప్పుడో?

(మొదటి పేజి తరువాయి)

పంచాయతీ పాలకవర్గ సభ్యులు స్థలం ఇవ్వడంలో జాప్యం చేయడంతో వేరే గ్రామాల్లో నిర్మించారు.ప్రస్తుతం సబ్ స్టేషన్ పనులన్నీ పూర్తైన పరిస్థితి మాత్రం అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని.. .అన్న చందంగా తయారైంది.సబ్ స్టేషన్ ఆవరణలో పిచ్చిమొక్కలతో నిండిపోయింది.

**- మూడు గ్రామాల విద్యుత్ సమస్యలకు పరిష్కారం.**

ధర్మారంలో సబ్ స్టేషన్ ప్రారంభమైతే మల్కపేట, ధర్మారం, కనగర్తి గ్రామాలకు లబ్ది చేకూరి ఆ గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కా రమవు తాయి. ధర్మారంలో 800 గృహాలకు ,750 వ్యవసాయ మోటార్లకు విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి.మల్కపేటలో 535 గృహాలకు 400 పైచిలుకు వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. అలాగేకనగర్తి శివారులోని 3 రైస్ మిల్లులు, ధర్మారంలోని ఒక రైస్ మిల్లుకు నిరంతరం విద్యుత్ ను సరఫరా చేయనున్నారు. సబ్ స్టేషన్ ప్రారంభిస్తే వీటన్నింటికీ ప్రయోజనం చేకూరుతుంది.

**సబ్ స్టేషన్ ను వెంటనే ప్రారంభించాలి.**

**- పోట్లపల్లి సత్యనారాయణ రావు ,ప్యాక్స్ డైరెక్టర్, ధర్మారం**

సబ్ స్టేషన్ పనులు పూర్తయ్యిఏడాది కావస్తున్న ఇంతవరకు ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఇది ప్రారంభంఅయితే రైతులకు పలుగ్రామాల ప్రజలకు లో ఓల్టేజీ సమస్యలు తీరుతాయి. ఇప్ప టికైన అధికారులు సబ్ స్టేషన్ను ప్రారంభిం చేలా చర్యలు తీసుకోవాలి .

**ఆపరేటర్లు లేక.....**

**- ప్రదీప్ ,ఏడీ,ఎన్పీడీసీఎల్**

ధర్మారం విద్యుత్ సబ్ స్టేషన్ పనులు పూర్తయ్యాయి. ఆపరేటర్లు లేకపోవడంతో సబ్ స్టేషన్ ను ప్రారంభించలేకపోయాం. ముగ్గురు ఆపరేటర్లు అవసరం ఉండగా అందుబాటులో లేక జాప్యం జరుగుతుంది.ఉన్నతాధికారులకు విషయాన్ని నివేదించాం.త్వరలోనే ఆపరేటర్లను నియమించి సబ్ స్టేషన్ ను అందుబాటులోకి తీసుకొస్తాం.

**లో ఓల్టేజీ తో తరచూ కరెంట్ పోతుంది.....**

**- తంగలపల్లి ముత్తయ్య,**

రైతు,ధర్మారం

లోఓల్టేజీ సమస్యతో తరచూ ట్రాన్స్ఫార్మర్ ఫ్యూజ్ వైర్ పోయి కరెంట్ పోతుంది .దీంతో పొలాల వద్దనే పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది.ధర్మారం నూతన సబ్ స్టేషన్ ప్రారంభం అయితే లో ఓల్టేజీ సమస్యతీరి రైతులకు నాణ్యమైన విద్యుత్ అందుతుంది.ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి సబ్బ స్టేసన్ వెంటనే ప్రారంభించాలి.

# సింగరేణి ఎన్నికల్లో ఐఎన్ టీయుసీ ని భారీ మెజార్టీతో గెలిపించండి

## - అవినీతిరహిత పాలనకు అవకాశం ఇవ్వండి - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐఎన్ టీయుసీ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కోరారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి సింగరేణి సంస్థకు చెందిన జిడికె -11వ బొగ్గు గని, వకీల్ పల్లి మైన్, ఆర్జీ-2 ఏరియా వర్క్ షాప్ లలో జరిగిన గెట్ మీటింగ్ లలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వివిధ యూనియన్ ల నుండి ఐఎన్ టీయుసీ లో చేరిన పలువురు సింగరేణి కార్మికులకు కండువాలు కప్పి ఆహ్వానిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికులు అంటే త్యాగధనులని, ఉద్యమాల దివిటీలని అన్నారు. రక్తాన్ని చెమటగా మార్చి బొగ్గును వెలికి తీసి దేశానికి వెలుగులు అందిస్తున్న దేవుళ్ళు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో ఉద్యమ తీవ్రతను పతాక స్థాయికి పెంచి, రాష్ట్ర ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించిన తీరు, కొట్లాడిన విధానం తెలంగాణ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని చెప్పుకొచ్చారు. అలాంటి గొప్ప త్యాగధనులైన సింగరేణి కార్మికుల అభివృద్ధి, సంక్షేమానికి గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని, వారి ప్రతి మాటలో అబద్ధం, ప్రతీ హామీలో మోసం , డొల్లతనం ప్రస్ఫుటంగా కనిపించాయని వివరించారు. కారుణ్య నియామ కాల పేరుతో అతిపెద్ద మోసం చేశారని, మెడికల్ అన్ ఫిట్ పేరుతో కార్మికులను నిలువు దోపిడీ చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన టిబిజికేఎస్ నాయకులు కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు పెట్టిస్తామని చెప్పి పెద్ద ఎత్తున చందాల పేరుతో దందాలు చేశారని మండిపడ్డారు. సింగరేణిలో హరితహారం పేరు చెప్పి కోట్ల రూపాయలు కార్మికుల సొమ్మును లూటీ చేసిందని, బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల పేరుతో కార్మికులపై పని భారం పెంచిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వందేనని, సింగరేణి ఆస్తులను సైతం తాకట్టు పెట్టి అనేక అప్పులను తీసుకొని కార్మికుల పొట్ట కొట్టిందని ఆరోపించారు. ఇప్పుడు జరిగే సింగరేణి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐఎన్ టీయుసీ కి అండగా నిలువాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కోరారు. అవినీతి రహిత పాలనకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ



ఎమ్మెల్యేగా తను భారీ మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉండాలని తెలిపారు. సింగరేణి కార్మికుల కు ఆదాయపన్ను రద్దు, సొంతింటి కల ను నెరవేర్చడంతో పాటు సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమా నికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని అన్నారు. రామగుండం ప్రాంతంలో సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల సహకారంతో నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, అవినీతి రహిత పాలన అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు అధిక సంఖ్యలో సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**సూర్య వేములవాడ టౌన్**

వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి ఆలయానికి భక్తులు పోటెత్తారు.వరుస సెలవులు అందులో సోమవారం కావడంతో సమ్మక్క సారక్క జాతర కు ముందు ఏములడా రాజన్న సన్నిధికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు క్యూలైనులలో కిక్కిరిసిపో యారు. దీంతో రాజన్న దర్శనానికి నాలుగు గంటల సమయం పడుతుంది భక్తుల రద్దీ దృష్టియా గర్భలాయములో అర్జీత సేవలను అధికారులు రద్దుచేశారు. వేములవాడ లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి.

# పోలీసుల వైఫల్యమా....? దొంగల నైపుణ్యమా......?

(మొదటి పేజి తరువాయి)

ఆందోళన రేకెత్తిస్తోంది. వరుస దొంగతనాలు పోలీసుల వైఫాల్యమా...? దొంగల నైపుణ్యమా....? అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. పట్టణంలోని బ్రాహ్మణవాడలో తాళాలు వేసి ఉన్న అయిదు ఇళ్లలో ఇటీవల దుండగులు చోరికి పాల్పడ్డారు. ఇంట్లో బిరువాల్లో ఉన్న 8 తులాల బంగారం, 60 వేల నగదు, సీసీ కెమెరాల డీవీఆర్ను సైతం ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సమీపంలో ఉన్న సీసీ పుటేజీల ఆధారంగా విచారణ చేపట్టారు. ఈ సంఘటన మరువక ముందే తాజాగా సోమవారం తెల్లవారుజామున సాయిబాబా గుడి సమీపంలోని సాయిరాం నగర్ లో మూడు ఇండ్లు, ఒక్క దుకాణం తాళాలు పగలగొట్టి రూ. 10 వేల నగదు ఎత్తుకెళ్లారు. కొద్ది రోజుల వ్యవధిలోనే దొంగలు వరుస దొంగతనాలకు పాల్పడడంతో పట్టణ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం చలికాలం కావడం, చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఇండ్లలో కూలర్లు, ఫ్యాన్లు వాడకం గణనీయంగా తగ్గి పూర్తి నిశ్శబ్ద వాతావరణంలో చిన్నపాటి అలికిడి అయిన వీధి మొత్తం వినిపించే పరిస్థితులు ఉన్నాయి. ఈ క్రమంలో దొంగతనాలు జరగడం అసాధ్యమే అయినప్పటికీ పట్టణంలో వరుస దొంగతనాలు కలవరపెడుతున్నాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిఘా మరింత తీవ్రతరం చేసి దొంగతనాలు అరికట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

**4 వేల నగదు ఎత్తుకెళ్లారు. - నటేష్, జగిత్యాల పట్టణ సిఐ**

జగిత్యాల పట్టణంలోని సాయిరామ్ నగర్లో ఆదివారం రాత్రి జరిగిన దొంగతనంలో 4 వేలు రూపాయలు ఎత్తుకెళ్లారు. ఇటీవల బ్రాహ్మణవాడలో, ప్రస్తుతం సాయిరాం నగర్ లో జరిగిన దొంగతనాలపై క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరిస్తున్నాం. దొంగలను త్వరలోనే పట్టుకుంటాం. పట్టణ ప్రజలకు పూర్తి భద్రత కల్పిస్తాం, ఆందోళన చెందవలసిన అవసరం లేదు. సింగరేణి కార్మికుల సొంత ఇంటి కలను నిజం చేస్తాం రవీందర్ రెడ్డి, బ్రాంచ్ కార్యదర్శులు ఎన్ శ్రీనివాసరావు, సందేల కుమారస్వామి, ఫిట్ సెక్రటరీ ఉయ్యాల కుమారస్వామి, మర్రి ఓదెలు, నారాయణ, కుమార్, రవీందర్, రవికుమార్, గంట వెంకటరమణారెడ్డి, కాట సత్యం, తోట చంద్రయ్య, సింగరేణి జిఎం కార్యాలయం ఉద్యోగులు, మహిళలు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి,ఎమ్మెల్యే గంగుల కమలాకర్,


**సూర్య,కరీంనగర్ రూరల్**



కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్ల గ్రామంలో చర్చ్ లో సోమవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు,క్షమా గుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత ముఖ్యమైన పండుగ అన్నారు. క్రిస్టియన్ సోదరులందరికి శుభం చేకూరాలని ఆ ఏసు ప్రభును ప్రార్థించినట్టు తెలిపారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య,దురుషేడ్ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి సర్వర్ జువాడి రాజేశ్వరరావు, పాస్టర్ లక్ష్మణ్ ఏసు .చేగుర్థి ఎంపిటిసి స్వరూప మోహన్ బిఆర్ఎస్ నాయకులు కోరుకంటి వేణుమాధవ్ రావు .బుర్ర రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# వీణవంక బాలికకు గిన్నిస్ బుక్ లో చోటు

**సూర్య, వీణవంక**





వీణవంక మండల కేంద్రానికి చెందిన బత్తిని సహస్ర శ్రీకి గిన్నిస్ బుక్ లో చోటు లభించింది. సహస్ర శ్రీ తన మిత్ర బృందంతో కలిసి హైదరాబాద్ లోని గచ్చిబౌళి స్టేడియంలో భారత్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య పోటీలు నిర్వహించారు. కాగా ఈ పోటీల్లో 6000 మంది కళాకారులతో కలిసి సుమారు ఏడు నిముషాల పాటు సహస్ర శ్రీ నృత్యం చేసింది. ఈ పోటీలకు రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క హాజరై తిలకించారు. ఈ సందర్భంగా ఈ నృత్య పోటీల్లో పాల్గొన్న వీరి కూచిపూడి నాట్యం గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ కు ఎంపిక అయినట్లు పర్యవేక్షకుడు రిషినాథ్ తెలిపి వీరి బృందానికి ధ్రువీకరణ పత్రాన్ని భారత్ ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపకుడు కేవీ రమణారావు, అధ్యక్షురాలు లలితకు అందజేశారు. కాగా బత్తిని సహస్ర శ్రీ ని మండలానికి చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు పలువురు అభినందించారు.

# క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ లోని పలు చర్చ్ లలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో సోమవారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్ కుమార్, మాజీ సర్పంచ్ పోలంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, సమ్మెట సంపత్, సందమల్ల నరేష్, టేకుల శ్రావణ్, మిడిదొడ్డి రాజు, మంద సాయి, విష్ణు, మణిదీప్, రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించు కొని హుజురాబాద్ పట్టణంలోని వివిధ చర్చిల్లో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని చర్చిలను సర్వాంగ సుందరంగా అలంకరింపజేశారు. పట్టణంలోని సిఎస్ఐ పెంత కొస్తూ, బిలీవర్స్ బాప్టిస్ట్ అగాపే అగ్నిజ్వాల మినిస్ట్రీస్ తదితర చర్చిలో సోమవారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా పాస్టర్లు, రెవరెండ్లు క్రీస్తు పుట్టిన విశేషాలను వివరించారు.



క్రీస్తు బోధనలు వల్ల మనం ఎలాంటి ప్రశాంతత పొందుతాము, నేటి సమాజం క్రీస్తు బోధనలు పాటించి ప్రశాంతత పొందాలని అన్నారు. క్రీస్తు జీవితమే త్యాగం నకు ప్రతిరూపం అని వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, ప్రత్యేక గీతాలను ఆలపించారు. ఏసుక్రీస్తు జన్మదిన వృద్ధాంతము నాటకాన్ని ప్రదర్శించడం సంస్కృతిక కార్యక్రమాలు భక్తి భావంలో నింపాయి. ఈ కార్యక్రమంలో అగాపే అగ్నిజ్వాల మినిస్ట్రీస్ చైర్మన్, ఫౌండర్ ఫాస్టర్ నాగిశెట్టి డానియల్, సతీష్ కుమార్, నవీన్, సంఘ సెక్రెటరీ సోల్లు బాబు, ప్రియాంక, శరణ్, గుడేపు రవీందర్, సోల్లు మహేందర్, నునిగంటి పద్మ, యేముల రోహన్, శ్రీలత, మారేపల్లి సుశీల, సంజీవ రావు, చంద్రకళ, దీప, పుష్పలత, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**హుజురాబాద్ రూరలలో.....**

హుజురాబాద్ మండలంలోని రంగాపూర్ కల్వరి చర్చిలో సోమవారం క్రిస్మస్ వేడుకలు చర్చ్ ఫాదర్ రెవ.డా. పి.ఆర్ నెల్సన్ ఆద్వర్యములో ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి క్రీస్తు పుట్టిన విశేషాలను బోధనలపై నెల్సన్ వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బిక్షపతి, స్వామి, విజయ, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.



## వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు స్పందన

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలంలో పలు గ్రామాల్లో సోమవారం నిర్వహిం చిన వికసిత భారత్ సంకల్ప యాత్ర స్పందన లభించింది. మండలంలోని చిన్న పాపయ్యపల్లి, కాట్రపల్లి, ధర్మరాజు పల్లి, కనుకుల గిద్ద, జూపాక, చెల్పూరు, బోత్తలపల్లి గ్రామాల్లో వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై ఎల్ఈడి స్క్రీన్ పై ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యువజన, పోషణ అభియాన్, ఉజ్వల తదితర కార్యక్రమాల పై నిర్వహకులు, కో - ఆర్డినేటర్ కేశెట్టి విజయకుమార్, ఆస్మా లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న పాపయ్య పల్లి సర్పంచ్ జి. దేంద్ర, డాక్టర్ సఫీర్ హుస్సెన్, డాక్టర్ రవీందర్ రావు, ఏఎన్ఎమ్ లు సుమలత , రేణుక, ఆశా వర్కర్లు నిర్మల, సునీత, ఎస్. రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఉయ్యాల ఉప్పమ్మ చనిపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కొమ్మిడి రాకేష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకులు సతీష్, సమ్మయ్య, విద్యాసాగర్, చంద్రమౌళి, సంపత్, రంజిత్, అనిల్, సంపత్, శ్రావణ్, రాజు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో క్రిస్మస్ వేడుకలు

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల కేంద్రంలో ఇమానుల్ ప్రార్థన మందిరంలో పాస్టర్ సామ్యూల్, బెరక ప్రార్థన మందిరంలో పాస్టర్ డి. మోజెస్, యేసు కృపా ప్రార్థన మందిరంలో బి. జాన్ విక్టర్ మందిరాల్లో సోమవారం యేసు క్రీస్తు వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలకు బిఎస్పి రాష్ట్ర అధికార ప్రతినిధి జక్కని సంజయ్ కుమార్ పాల్గొని క్రైస్తవ వేడుకల్లో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. వేడుకల సందర్భంగా మండల క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మేకల కోటిలింగం, దామేర శ్రీనివాస్, తాటిపల్లి సతీష్, పలు గ్రామాల క్రైస్తవులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాసవి మాతకు ప్రత్యేక కుంకుమ పూజలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాల యంలో వాసవి మాతకు లక్ష పసుపు కొమ్ములు, కుంకుమా ర్చన కార్యక్రమాన్ని సోమవారం మహిళ భక్తులు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్క మహిళ 500, 516 పసుపు కొమ్ములు తీసుకుపోయి వాసవి మాత ఎదుట పెట్టి మొక్కలు చెల్లించుకున్నారు. లక్ష పసుపు కొమ్ములతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో హుజురాబాద్ లోని వైశ్య మహిళా భక్తులు లక్ష పసుపు కొమ్ముల వాయినాల పూజలో కుంకుమార్చన పూజలు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయ కమిటీ చైర్మన్ కటకం శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కృష్ణారావు


**సూర్య, మెట్ పల్లి టౌన్**



మెట్ పల్లి మండలం రాజేశ్వరరావు పేట గ్రామంలో ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయినటువంటి గడ్డం సత్తయ్య కుటుంబాన్ని సోమవారం పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తక్షణమే ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇప్పిస్తామని అన్నారు. తప్పకుండా గడ్డం సత్తయ్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఆనంతరం కృష్ణారావు బాధిత కుటుంబానికి కొంత మొత్తం నగదును, ఇంటి సామాగ్రిని సాహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు తో పాటుగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లింగం, కొమిరెడ్డి లింగారెడ్డి, నరసయ్య, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కొంతం రాజం తదితరులు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన క్రైస్తవులు

**సూర్య బోయిన్పల్లి**



క్రిస్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా, ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన, సాంస్కృతిక పండుగ. సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రం తో పాటు తడగొండ పలు గ్రామాల చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు క్రైస్తవులు క్రిస్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా, ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన, సాంస్కృతిక పండుగ. ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న క్రిస్మస్‌ను క్రైస్తవులు జరుపుకుంటారు. లోక రక్షకుడిగా అవతరించిన యేసుక్రీస్తు పుట్టుక క్రిస్మస్ పండుగను ప్రపంచంలోని దాదాపు కోట్ల మంది ప్రజలు జరుపుకుంటారు క్రిస్మస్ అనేది ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న ఏసుక్రీస్తు పుట్టిన రోజున జరుపుకునే అత్యంత ప్రజాదరణ పొందిన క్రైస్తవ పండుగ. ఇది .. క్రైస్తవులకు అతి ముఖ్యమైన పండుగలు అందులో క్రిస్మస్ అతి పెద్ద పండుగ. "క్రిస్మస్" అంటే క్రీస్తును ఆరాధించడం అని అన్నారు. క్రిస్టమస్ ను పురస్కరించుకొని పలు చర్చిలలో ఫాస్టర్ లు క్రీస్తు బోధనలు వినిపించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.పలువురు యేసు క్రీస్తు గానాలు ఆలకించారు.

## అయోధ్య అక్షింతలతో ఊరేగింపు నిర్వహించిన భక్తులు...

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



అయోధ్య నుండి వచ్చిన అక్షింతల మూటలను పూలతో అలంకరించిన పల్లకిలో పెట్టుకొని డప్పు చప్పుల్లతో, మంగళహారతులు చేతబట్టుకొని భక్తులు భారీ ఊరేగింపు నిర్వహించారు.కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీ గ్రామంలో సోమవారం నిర్వహించిన అయోధ్య అక్షింతల వితరణ కార్యక్రమంలో పాల్గొన్న తిమ్మాపూర్ ఖండ సహకార్యావాహ ఆవుల కుమార్ మాట్లాడుతూ అయోధ్య నుండి వచ్చింటువంటి అక్షింతల మూటలకు గణపతి దేవాలయం లో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి పల్లకిలో మోసుకెళ్లి మల్లికార్జున స్వామి ఆలయంలో భద్రపరచినట్లు తెలిపారు. భక్తి శ్రద్దలతో పాదరక్షలు ధరించకుండా, పిల్లలు,మహిళలు, గ్రామ పెద్దలు ఊరేగింపులో పాల్గొని నెత్తిన కలశం, అక్షింతలతో కూడిన గంపలను మోసుకుంటూ శ్రీరాముని పై వారికున్న భక్తి విశ్వాసాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు.నూతన ఏడాది జనవరి మొదటి వారంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవలు చేస్తున్న సభ్యుల ద్వారా గ్రామంలోని ఇంటింటికి తిరిగి అక్షింతలను అందజేస్తామని కార్యక్రమ నిర్వాహకులు ఎడ్ల భూంరెడ్డి తెలిపారు.ఊరేగింపు అనంతరం యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆవుల ఓదెలు ఏర్పాటు చేసిన పులిహోర వితరణ కార్యక్రమంలో సుమారు 150 మందికి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,సేవా సమితి మహిళలు, వివిధ సంఘాల కులపెద్దలు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో వాజ్ పేయి 99వ జయంతి వేడుకలు

**సూర్య, శంకరపట్నం:**



మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి 99వ జయంతి వేడుకలను సోమవారం బిజెపి శంకరపట్నం మండల ప్రధాన కార్యదర్శి దాసరపు నరేందర్ ఆధ్వర్యంలో వాజ్ పేయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ అశోక్, మండల ఉపాధ్యక్షుడు కాంతాలా రాజిరెడ్డి, ఎస్సీ మోర్చా శంకరపట్నం మండల అధ్యక్షులు కనకం సాగర్, బిజెపి నాయకులు ఓదెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎంపీపీ పావని వెంకటేష్

**సూర్య, ఇల్లందకుంట**



క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఇల్లందకుంట మండలంలోని బూజు నూరు గ్రామంలో గల చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో ఎంపీపీ పావని వెంకటేష్ దంపతులు పాల్గొని భక్తులతో పాటు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేస్తూ బాల యేసు జననాన్ని పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలలో తాము పాల్గొన్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం రూ.10000 లను చర్చికి విరాలంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ గుర్రం బాలరాజు, సురేష్, లతా సదానందం, స్వరూప సదానందం, భాగ్య, రవీందర్, హేమలత, రమేష్, కమలమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా.ఎంపిపి.

**సూర్య. ఇల్లంతకుంట**




మండలంలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన చింతలపల్లి రాజిరెడ్డి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎంపిపి ఉట్కూరి వెంకటరమణారెడ్డి పరమార్శించారు. ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకొని, అధైర్య పడవద్దని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సహకారం తో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అండగా ఉంటానని తెలిపారు. ఆయన తో పాటు మాజీ ఎంపిపి గుడిసె ఐలయ్య యాదవ్, మానకొండూరు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటి, తాళ్ళపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు సింగిరెడ్డి మహేందర్ రెడ్డి, కళ్లెం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ తిరుపతి, కడగండ్ల తిరుపతి, బొడ సాయికృష్ణ, అబ్బు వెంకటరమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలం రాజారాంపల్లి లోని స్వామివివేకానంద విగ్రహ ఆవరణలో మాజీ ప్రధాని, బిజెపి జాతీయ మాజీ అధ్యక్షులు అటల్ బీహారి వాజ్ పేయి 99 వ జయంతి వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి నాయకులు జాడి బాలరెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకలను పురస్కరించు కొని బిజెపి నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు, వాజ్ పేయి అమరహే అంటూ నినాదాలు చేస్తూ, భారత్ మాతాకీ జై అంటూ కూడలి వద్ద గల ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బిజెపి నాయకుడు బాలరెడ్డి మాట్లాడుతూ... వాజ్ పేయి ప్రధానిగా ఉన్న సమయంలో పేద ప్రజలకు అనేక సంస్కరణలను తీసుకువచ్చాడని సుపారి పాలన సాధించాడని తెలిపారు. ఆయన స్ఫూర్తి ప్రదాత, రాజకీయ నీతజ్ఞుడు అని కొనియాడారు. ఈరోజు ఆయన చేసిన సేవలు గుర్తించుకొని ఆయన ఆశయ సాధన కోసం మనమందరం పార్టీ కోసం కృషి చేయవలసిన అవసరం ఉంది అని చెప్పుకొచ్చారు. అతని స్ఫూర్తితో రెండుసార్లు బిజెపి ప్రభుత్వం ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చిందని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ ఆయన పేదలకు చేసిన మంచి పనులను గుర్తుంచుకొని ఆయన స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో పార్లమెంటులో బిజెపిని అధికారంలోకి తీసుకురావడానికి ప్రధాని మోడీ ని మరోసారి ప్రధాని ని చేయడానికి బిజెపి నాయకులంతా కిందిస్థాయిలో పనిచేయాలని, మోడీ సహాయ సహకారాలతో పేద ప్రజలకు ఆయన చేసిన ఘనతను, పథకాలను వివరిస్తూ ముందుకు సాగాలని కోరారు. అనంతరం వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రావు హనుమంతరావు, మాజీ అసెంబ్లి కన్వీనర్, కొత్తపేట సర్పంచ్ కొమ్ము రాంబాబు, బిజెవైఎం జిల్లా కార్యదర్శి ఈర్ల నవీన్, మండల ప్రధాన కార్యదర్శులు సబ్బు సంతోష్, మంచుకట్ల రవి, పొన్నం నరేష్, ఎస్సిమోర్చ మండల అధ్యక్షుడు కుసునపల్లి హనుమంత్, యువ మోర్చ నాయకులు బొద్దుల నాగరాజు, నాయకులు కుసునపల్లి రవి, కుసుమ రాజేందర్, చొప్పదండి అశోక్, నరేష్, తిరుపతి ప్రజలు ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య జగిత్యాల

## బీజేపీ పార్టీకి, పదవికి రాజీనామా

**సూర్య, కోరుట్ల టౌన్**



భారతీయ జనతా పార్టీ సభ్యత్వానికి, తన ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్లు పోతుగంటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 28సంవత్సరాలుగా ఎబివిపి, బీజేవైఎం లో పని చేశాను. ఇప్పుడు బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో పార్టీ సరైన గుర్తింపు ఇవ్వడం లేక బిజెపి ప్రధాన కార్యదర్శి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను. అలాగే 179 బూత్ అధ్యక్షురాలు పోతుగంటి అరుణ రాజీనామా ప్రకటించారు. ఇకనైనా పార్టీలో పని చేసే వారికి సరైన గుర్తింపు ఇవ్వగలరని రాష్ట్ర జిల్లా అదిష్టానాన్ని కోరినట్లు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా వాజ్ పెయి జయంతి వేడుకలు

**సూర్య, మెట్‌పల్లిటౌన్**



పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి తొంబై తొమ్మిదవ వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ మాట్లాడుతూ వాజ్పేయి జీవితం ప్రపంచంలోని ప్రజలందరికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. వారు చేపట్టిన కార్గిల్ యుద్ధం, నాలుగు లైన్ల జాతీయ రహదారులు, పనికి ఆహార పథకం మరియు వరద నీటి కాలువల నిర్మాణం మొదలగు అంశాలు దేశానికి గొప్ప కీర్తిని సంపాదించిపెట్టాయి అని, అలాగె ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో వాజ్పేయి కలలు కన్న స్వరజ్యం ఏర్పడిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ శివ, పార్టీ సీనియర్ నాయకులు కృష్ణమాచారి, శ్రీనివాస్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు బండారి రమేష్, పొలాస భూమేష్, శ్రీనివాస్, పండిగిరి శ్రీనివాస్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఆర్మూర్ రంజిత్, ప్రధాన కార్యదర్శి కలికోట శ్రీకాంత్, మహిళా మోర్చ పట్టణ అధ్యక్షురాలు పుల్ల సౌజన్య, మరియు రాజ్ కుమార్ కార్యదర్శి భీమ్నాథ్ విజయ్, కాధస్తు శ్రీనివాస్, మాదస్తు సాయి ప్రసాద్,కోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు నిధులను తక్షణమే విడుదల చేయాలి

**సూర్య -కోరుట్ల**



యాసంగి వ్యవసాయ పంట పనులు ప్రారంభమైన ప్రస్తుత నేపథ్యంలో తక్షణమే రైతుబంధు నిధులను విడుదల చేయాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . రైతుబంధు డబ్బులు అందక అన్నదాతలు పెట్టుబడుల కోసం ప్రైవేట్ వ్యాపారుల వద్ద అప్పుల కోసం వెతుక్కునే పరిస్థితి నెలకొందన్నారు . యాసంగి వ్యవసాయ పంటలు వేసే సమయం అసన్నమైనందున రైతులు పంట సాగు చేయడానికి విత్తనాలు , ఎరువులను సిద్ధం చేసుకునేందుకు వాటిని కొనుగోలు చేయడానికి డబ్బులు అవసరం ఉన్నందున రైతుల పంట అవసరాల నిమిత్తం రైతుబంధు డబ్బుల కోసం రోజుల తరబడి రైతులు ఎదురుచూస్తున్నారని తెలిపారు . అన్నదాతల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని త్వరితగతిన రైతుబంధు డబ్బులను రైతుల బ్యాంకు అకౌంట్ల లో జమ చేసేందుకు తక్షణమే తగు చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి చేశారు .

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య, మెట్‌పల్లి**



పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. లయన్స్ క్లబ్ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని క్రిస్మస్ కు కేక్ కట్ చేయడం ఆనవాయితీగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ క్యాషియర్ ఇల్లెందుల శ్రీధర్, శ్రీనివాసరావు, అరుణ్ దీప్ గౌడ్, ఇల్లెందుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బైక్ దగ్ధం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని 28 వ వార్డు శ్రీ రామ్ నగర్ లో సోమవారం యూసుఫ్ అనే వ్యక్తికి చెందిన నిలిపి ఉన్న బైక్ ప్రమాదవశాత్తు నిప్పంటుకుని దగ్ధం అయ్యింది. ఒక్కసారిగా బైక్ కు మంటలు అంటుకొవడంతో ప్రజలు అక్కడి నుండి పరుగెత్తరు. స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే ఈ బైక్ కు ప్రమాదవశాత్తు నిప్పంటుకుందా లేక ఎవరైనా దహనం చేశారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని జన్మదిన వేడుకలు

**సూర్య,కోరుట్ల టౌన్**



భారతదేశ మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి జయంతిని పురస్కరించుకొని కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ దావఖానాలో గర్భిణీ స్త్రీలకు పాలు, పండ్లు,బ్రెడ్ ప్యాకెట్లు పంచడం జరిగింది.అలాగే రాంనగర్ ఏరియాలోని అటల్ బీహార్ వాజ్ పేయి విగ్రహానికి బిజెపి కౌన్సిలర్ మాడవేణి నరేష్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పీసరి నర్సయ్య, జిల్లా అధికార ప్రతినిధి తిరుమల వాసు,కోరుట్ల పట్టణ బిజెపి నాయకులు రుద్ర శ్రీనివాస్,పట్టణ మాజీ అధ్యక్షులు చిరుమల్ల ధనుంజయ్,గిన్నెల అశోక్,ఆకుల రంజిత్,బింగి వెంకటేష్,ఓం ప్రకాష్,దామ రాజేష్,ఎర్ర రాజేందర్,కంతం ఉదయ్,వల్లోజి నగేష్,నారవేణి అశోక్, ముల్క ఆంజనేయులు, గోపాల్, మేకల గణేష్,గుగ్గిళ్ళ అశోక్,దుర్గాప్రసాద్,బీజేవైఎం జిల్లా కార్యదర్శి సాడిగే మహేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్లపెల్లి సాగర్, ఐటి సెల్ ఇట్యాల నవీన్,బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి గోనెల రాజశేఖర్,గుండేటి సాయి,ఉపాధ్యక్షులు కంతం శ్రీనివాస్,దమ్మ సంతోష్ రెడ్డి,రాగంశెట్టి సాయి, తదేల ప్రశాంత్, పంబల్ల అజయ్,గుండేటి శివ, మైనార్టీ నాయకులు తహేర్, చాంద్ పాషా,తదితర బిజెపి,బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న పోలీసులు

**సూర్య, మెట్‌పల్లిటౌన్**



పట్టణంలోని బస్ డిపో వద్ద అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కోరుట్ల మండలం నాగులపేట గ్రామం నుండి మెట్ పల్లి కి అక్రమంగా తీసుకు వస్తున్న రెండు ట్రాక్టర్లను బస్ డిపో వద్ద పట్టుకుని ట్రాక్టర్ల యజమానులపై కేసు బుక్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలు

**సూర్య,రాయికల్**



మండలం లోని భూపతి పూర్ గ్రామంలో స్వర్గీయ అటల్ బిహారి వాజపేయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు మాట్లాడుతూ నీతివంతమైన సుపరిపాలన ప్రజలకు అందించాలనే వాజపేయ్ తపన,ప్రతీ ఒక్కరికి ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు తిప్పిరెడ్డి రాజశేఖరరెడ్డి,సంకోజీ శేఖర్,రమేష్ రెడ్డి,కట్కామ్ వెంకటేష్,మంగళరావు రాము,ఆనంద్,సుధాకర్ మాదిరె,కేజీ రామ్,రాజేంద్ర ప్రసాద్,రాజేష్,రాజు, గంగాధర్,సంతోష్,నిఖిల్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ కు కేపాసిటర్స్ అమర్చిన అధికారులు

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం రేకులపల్లి గ్రామంలో వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న ట్రాన్స్ఫర్మర్ కి 30 కేపాసిటర్స్ ని గ్రామానికి చెందిన శ్రీనివాస్ రావు తెప్పించి ఏ డి ఈ హరీష్ చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఏఈ శ్రీనివాస్, లైన్ మెన్, శ్రీనివాస్, రాంబంటు, గ్రామ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రావు, దుబ్బయ్య, రాజేష్, రాకేష్,వెంకటేష్, శంకర్, అంజి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలలో లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి**



మండల కేంద్రంలోని చర్చిలో సోమవారం జరిగిన క్రిస్మస్ వేడుకలలో ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చిలో కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మీరు వెంట మండల నాయకులు సంగనబట్ల దినేష్, చిలుముల లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి కృపతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**- విజయవంతానికి మారుపేరు గంగారం. - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గరుడ ఆంజనేయ స్వామి కృపతో నియోజకవర్గంతో పాటు గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని స్వామివారినీ వేడుకున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో శ్రీ గరుడ ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్టాపన, నవగ్రహ, నాగదేవత, ధ్వజస్తంభ శిఖర ప్రతిష్టాపనలు ,వేద పండితుల మంత్రోత్సవాల మధ్య భక్తుల రామస్మరణల మధ్య అంగరంగ వైభవంగా విగ్రహాలను ప్రతిష్టించారు. ప్రతిష్టాపన వేడుకల్లో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మాజీ ఎంపిపి గోపగోని సారయ్య గౌడ్ లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ ఈర్ల ఓదెలు ఆధ్వర్యంలో అతిథులను ఘనంగా శాలువాలతో



సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ గంగారం గ్రామ ప్రజలు కలిసికట్టుగా ఉండి పెద్ద ఎత్తున ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపన వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. గంగారం అంటేనే విజయవంతానికి మారుపేరని అంతే విధంగా గ్రామస్తులందరూ కలిసికట్టుగా కార్యక్రమాలు విజయవంతంగా జరుపుకోవాలని అభినందనీయం ఎమ్మెల్యేగా గెలిచి కాల్వ శ్రీరాంపూర్ మండలానికి మొదటగా గంగారం లో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రావడం సంతోషదాయకమన్నారు .గరుడ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండి పాడిపంటలు సమృద్ధిగా పండి, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావుకు గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మతోపాటు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో గణస్వాగతం పలికారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, యూత్ సభ్యులు ఎమ్మెల్యే విజయరమణారావును పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో



ఆలయ చైర్మన్ ఈర్ల ఓదెలు, గ్రామ పురోహితులు అంబరీష్ శర్మ, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ ఈద రాజమ్మ సత్యనారాయణరెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, సర్పంచ్ ఓరుగంటి కొమురయ్య గౌడ్, ఎంపీటీసీ రావి సదానందం, కాంగ్రెస్ నేతలు ఎండి మునీర్ గాజన వేన సదయ్య, బాల సమ్మయ్య, పోశాల సదానందం, మాదాసి సతీష్, సబ్బని రాజమల్లు, ఎండి కలిముద్దీన్, రేకుల రఘు, మేడి అశోక్ గౌడ్, నేదురు రమేష్, అరెల్లి రమేష్, ముస్కు మధు, కాల్వ వేమారెడ్డి, రానవేన రవి, అనుముల రాజిరెడ్డి, రాన వేన రామస్వామి, ముష్కే కిరణ్, ముస్కు కొండయ్య,ఆవుల రామన్న, మల్లారెడ్డి, రమేష్, శ్రీనివాస్, సంపత్,కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే ను కలిసిన పందిళ్ళ గ్రామస్తులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పెద్దపెల్లి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళ గ్రామస్తులు కలిసి ఆర్థిక శుభాకాంక్షలు సందర్భంగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ సర్పంచ్ అటికం శంకర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి రసూల్ ,పోతారావేన మహేందర్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ రేవెల్లి సాలయ్య, ముదిరాజ్ కుల నాయకులు నెల్లి రవీందర్, పోతురవేణి కొమురయ్య (మేస్త్రి), కందుల రమేష్,బండి కొమురయ్య, పోతురవేణి స్వామి, పోతరవేణి రమేష్, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు చిలుముల మల్లేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిలుముల రాజు,పొన్నం శ్రీనివాస్ గౌడ్, నల్లగొని మారన్నగౌడ్ పందిళ్ళ హమాలి సంఘం అధ్యక్షుడు దర్ముల రమేష్, వెల్ది రమేష్,సంపంగి సదానందం, నాగేల్లి రాజయ్య,చిలుముల సందీప్, రాములు తదితరులు ఉన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన చెప్యాల నరసయ్య (73) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై టి శ్రీనివాస్ తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన నరసయ్య గత కొన్ని రోజుల నుండి తన కుమారుడి తో ఇంటి గొడవల వల్ల తన భార్య బాగోగులు చూసుకునే వారు లేరని మనస్థాపానికి గురై ఆదివారం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతుని కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ వివరించారు.

## కేసీఆర్ పాలనలోనే క్రైస్తవుల సంక్షేమం, అభివృద్ధి

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**సూర్య-గోదావరిఖని:**



బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలోనే క్రైస్తవుల సంక్షేమం, అభివృద్ధి జరిగిందని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ మేరకు సోమవారం గ్లోరియస్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో రామగుండం తాజా మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ తో కలిసి ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని, క్రిస్మస్ పండుగతో ప్రతి ఇంటా శాంతి సౌభాగ్యాలు నెల కొనాలని ఆకాక్షించారు. క్రైస్తవులు ఎక్కడైతే ఉంటారో అక్కడ శాంతి, ప్రేమ, ఆధారణ, ఆప్యాయత, అనురాగం ఉంటుందన్నారు. యావత్తు ప్రపంచ శాంతి కోసం ప్రజానీకం కోసం ప్రార్ధన చేసే గొప్ప సంస్కృతి సంప్రదాయాలు కలిగి ఉన్నదే క్రిస్టియానిటి అని, క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఇక్కడ జరుగుతున్న వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వీరి వెంట నాయకులు దొమ్మేటి వాసు నూతి తిరుపతి ఉన్నారు.

## గుండెపోటుతో పొలంలోనే రైతు మృతి

**సూర్య ముత్తారం**



గుండెపోటుతో కుప్పకూలి రైతు మృతి చెందిన ఘటన ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మృతుడు పప్పు కొమురయ్య (43) తనకున్న వ్యవసాయ పొలంలో నాటు వేస్తుండగా ఒక్కసారిగా ఛాతీలో నొప్పి వస్తుందని కుప్పకూలిపోయాడు అతన్ని చూసిన కూలీలు వెంటనే పొలం నుండి బయటకు తీసుకువచ్చి ముత్తారంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారని తెలుస్తోంది. మృతుడికి భార్య శ్వేత, కూతురు శ్రీ దీపిక, కొడుకు మహేష్ లు ఉన్నారు.

## ఏఐటియుసి లో చేరిన చందనాపూర్ సర్పంచ్

**సూర్య-గోదావరిఖని:**



పట్టణానికి సమీపంలోని చందనాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ శంకర్, రిలే సి ఓవర్ మేన్ శ్రీనివాస్ సోమవారం ఏఐటియుసి లో చేరారు. యూనియన్ లో చేరిన వారికి ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోషం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జిడికె-11 వ ఇంక్లైన్ లో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా అదే పనిలో పనిచేస్తున్న చందనాపూర్ సర్పంచ్ శంకర్ తో పాటు మరికొంతమంది ఏఐటీయుసీలో చేరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏఐటియుసి ని డిసెంబర్ 27 న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఎం.సంపత్, చక్రపాణి , సిద్దమల్ల రాజు, గొడిశల నరేశ్, ఆరెల్లి రాజేశ్వరరావు, చెప్యాల భాస్కర్, కిరణ్, రంజిత్, రమేష్, బాలు, ఏ.వి.ఎస్.ప్రకాశ్, ఇనుముల రాజమౌళి, నాయిని శంకర్, అంబటి శ్రీను, కళ్యాణ్, సంత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపు, చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ, శాసనసభ నిర్వహణ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, కార్మికులు వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని కార్మికులకు తగు న్యాయం జరిగే విధంగా చూస్తానని ఈ సందర్భంగా కార్మికులందరికీ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.రాజేశం, ఏ.రాజేశం, పీ. భూమయ్య, పి.శ్రీనివాస్, వి.కుమార్, ఎడ్ల సంపత్, కే.సది, మోహన్, లింగయ్య, సిహెచ్.రమేష్, కార్మికులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని మంత్రి శ్రీధర్ బాబుకి వినతి

**సూర్య మంథని**



సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం తీసుకురావాలని కోరుతూ రాష్ట్ర ఐ టి, పరిశ్రమ, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. 2004 సెప్టెంబర్ 1 నుండి తెలంగాణ రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్ని రద్దుచేసి నూతన పెన్షన్ విధానాన్ని అమలు చేశారని,ఈ విధానం ద్వారా ఆనాటి నుండి నేటి వరకు ఉద్యోగ ఉపాధ్యాయులు పదవి విరమణ తర్వాత పెన్షన్ పొందలేని పరిస్థితులలో ఆర్థికంగా, సామాజికంగా భద్రతను కోల్పోయి చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టీఎస్ సీపిఎస్ఈయు ఆధ్వర్యంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు కోరుతూ ఇప్పటివరకు అనేకమైనటువంటి ఉద్యమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఉద్యమాల ఫలితంగా ఉద్యోగ ఉపాధ్యాయుల యొక్క హక్కులను ఉద్యోగ ఉపాధ్యాయుల యొక్క సామాజిక భద్రతని పునరుద్ధరిస్తామని చెప్పి హామీ ఇచ్చిన మేరకు తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే సిపిఎస్ విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేస్తుందని ఆశిస్తున్నామని వినతి పత్రం లొ పేర్కొన్నారు. 2023 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యోగులకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ను అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందనీ, తమరు ఇచ్చినటువంటి హామీని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలోని రెండు లక్షల 50 వేల ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చెయ్యాలని టిస్సిపిస్ఈయు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు లింగం శ్రీనివాస్ కోరారు. ఇప్పటికే దేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఐదు రాష్ట్రాల్లో సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఆరవ రాష్ట్రంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ అమలు చేసే విధంగా చేయగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ సీపీఎస్సీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొంతుల కుమార్, కొమురోజు శ్రీనివాస్, పిఎంటిఏ టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుముల పోచయ్య, ఆకుల రమేష్, పెద్దిరాజు రాకేష్, జి. రాకేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## నేడు దత్తాత్రేయ జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని శ్రీ కోదండ రామాలయం-శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో మంగళవారం శ్రీ శ్రీ శ్రీ దత్తాత్రేయ మహోత్సవ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జయంతి వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# భారత రాజ్యాంగన్ని కాపాడుకుందాం

**- AIAYS మండల అధ్యక్షులు పారునంది జలపతి**

**తిమ్మపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

మను ధర్మాన్ని వ్యతిరేకిద్దాం.. భారత రాజ్యాంగన్ని కాపాడుకుందాం అని అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పారు నంది జలపతి అన్నారు .సోమవారం తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘ నాయకులతో కలిసి బహునులందరికి ఎలాంటి హక్కులు లేకుండా బ్రాహ్మణ వాదుల కాలంలో చితికిపోయారని ఆరోపిస్తూ మను ధర్మ శాస్త్ర సిద్ధాంతం ప్రతులను దహనం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మను ధర్మ సిద్ధాంతం బ్రాహ్మణ వ్యవస్థ కాపాడుకో



వడానికి,అగ్ర వర్ణాల దోపిడి వ్యవస్థకు రక్షణకు పుట్టిందే మను ధర్మ సిద్ధాంతం అని అన్నారు. దేశంలో మెజార్టీ ప్రజలకు సహజ సిద్ధమైన వనరులను దూరం చేయడానికి తమ కర్మ, గ్రహచారం అని నమ్మించడానికి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ఈ దుర్మార్గపు సిద్ధాంతం మన దేశాన్ని పట్టిపీడిస్తుందని అన్నారు. దిని దుష్ఫలితాలు నేటికీ అనేక అసమానతలకు మూలాలుగా కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి సిద్ధాంతాన్ని మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అట్టి ప్రతులను కాల్చివేశారు. కావున మళ్లీ ఆటువంటి పరిస్థితులు రాకుండా ప్రతి ఒక్కరు ప్రతిఘటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు బోయిని ఎల్లయ్య, పారునంది దుర్గయ్య,దప్పు నర్సయ్య, పారునంది కుమార్, పారునంది వీరయ్య, పారునంది మల్లయ్య, పారునంది రవి,పారునంది రాజయ్య, బోయిని భూమయ్య, పారునంది ఎల్లయ్య,జూల చందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాధాస్వామి సత్సంగ్ ఆశ్రమ వార్షిక వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని రాధాస్వామి సత్సంగం ఆశ్రమ 69వ వార్షికోత్సవ వేడుకలు ఆశ్రమ నిర్వాహకుడు మురికి రవీంద్ర ఆధ్వర్యంలో సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భక్తి గీతాలు ఆలపించి, ఆశ్రమ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ 69 సంవత్సరాల క్రితం హుజురాబాద్ పట్టణంలో రాధాస్వామి సత్సంగము ఠాకూర్ పదంసింగ్ గహోర్వార్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. అప్పటి నుండి అనేక సేవా కార్యక్రమాలు, భక్తిపరమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలలో దేశభక్తిని, దైవభక్తిని పెంపొందించడం జరిగిందని ఆశ్రమ నిర్వాకుడు మురికి రవీందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సభ్యులు, పలువురు రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## రాయికల్‌లో ఘనంగా క్రిస్మస్ డే వేడుకలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంతో పాటు కుమ్మరిపల్లి, అల్లిపూర్ తదితర గ్రామాల్లో క్రిస్మస్ పండగా వేడుకలు ఘనంగా జరిగాయి. రాయికల్ పట్టణంలో క్రిస్టియన్ అసోసియేషన్ మండల అధ్యక్షులు దులూరు ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు పాల్గొని,ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పంపిన క్రిస్మస్ కేకును కట్ చేసి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం అందించే దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి సందేశాన్నిచ్చిన ఏసుక్రీస్తు,సమాజంలో శాంతి,సమానత్వం కోసం బోధించిన బోధనలు శాంతిని పెంపొందిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ తురగా శ్రీధర్ రెడ్డి, ఆదివాసి గిరిజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కురిసెంగ వేణు,నాయకులు గంధ్ర అచ్యుతరావు, క్రిస్టియన్ సంఘ నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## అటల్ బీహారి వాజ్ పేయి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం

**- బిజెపి నాయకులు దయ్యాల మల్లేశం....**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ లోని గోకుల్ నగర్ లో బిజెపి నాయకులు దయ్యాల మల్లేశం ఆధ్వర్యంలో అటల్ బీహారి వాజ్పేయి జయంతి , సుపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ అటల్ బిహారీ వాజ్ పాయ్ భారతదేశ ప్రధానిగా ఉన్నప్పుడు దేశంలో అనేక సంస్కరణలు తీసుకు వచ్చారని, మౌలిక సదుపాయానికి శ్రీకారం చుట్టారనన్నారు. ప్రజాసంక్షేమం దేశఅభివృద్ధి,సుపరిపాలన అందించిన మహానీయులు అటల్ బిహారీ వాజ్పేయి అని కొనియాడారు. వాజ్పేయి జీవితం భావితరాలకు ఆదర్శము స్ఫూర్తిదాయకమన్నారు.

## వొడితల ప్రణవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మద్దుల ప్రశాంత్ పటేల్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ సోమవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని వీణవంక మండలంలో పర్యటించారు. వీణవంక కు విచ్చేసిన సందర్భంగా బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు మద్దుల ప్రశాంత్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీల సమస్యలను పరిష్కరించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కి వివరించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దాసారపు ప్రభాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదాసి సునీల్, సతీష్ కుమార్, మధు తదితరులు ఉన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య - మానకొండూర్ :**



క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ వస్తుందంటే చాలు క్రైస్తవులు నెలరోజుల ముందు నుండే పండుగ వాతావరణం నెలకొం టుంది మతాలకతీతంగా ప్రతి ఒక్కరు ఈ క్రిస్మస్ వేడుకల్లో భాగస్వాములు కావడం ఈ పండుగ ప్రత్యేకత క్రిష్మాస్ పండుగ సందర్భంగా సోమవారం మానకొండూర్ మండలంలోని కొండపల్కల, పోచంపల్లి, గ్రామాలలోని ప్రార్థన మందిరంలో లోక రక్షకుడు యేసు క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు ఆనందోత్సవాలతో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. చర్చిలను రంగు రంగు విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. క్రిస్మస్ ట్రీలను అందంగా అలంకరించారు.ప్రత్యేక గీతాలు, ప్రార్థనలు, నృత్యాలతో ప్రభువైన యేసు త్యాగాల గుర్తు చేసుకున్నారు. పాస్టర్లు యేసు యొక్క భోదనలు,శాంతి సందేశాలను క్రైస్తవులకు వివరించారు .అనంతరం చిన్నారులు చేసిన నృత్యాలు ,శాంతి గీతాలు పలువురిని అలరించాయి. కొండపల్కల లోని యేరుసలెం ప్రార్థన మందిరంలో పాస్టర్ జయరాజ్, యేసుక్రీస్తు ప్రార్థన మందిరంలో ఉండాటి ఆంజనేయులు క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు.ఆయా ప్రార్థన మందిరాలలో ఏసుప్రభు జన్మదిన సంద ర్భంగా కేకులు కోసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జయరాజ్, మాట్లాడుతూ ఏసు జన్మించిన ఈ పవిత్ర దినం ప్రతి జీవితానికి ఆనంద పర్వదినం అన్నారు.మనమంతా ఆ దేవుడి బిడ్డలం మని ప్రపంచ శాంతికి కలిసుండాలని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధి ల్లాలని ఆకాంక్షిస్తూ క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో సేవకురాలు భాగ్య,దైవజనులు ఉపకార్,సంఘ పెద్దలు దావీదు, కొంరయ్య, శ్రీను, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## చర్చి లలో క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలు.


**సూర్య, ఓదెల**



ఓదెల మండలంలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చర్చిలను ప్రత్యేకంగా ముస్తాబు చేసి క్రిస్మస్ ట్రీ అలంకరించారు.ఓదెల మండలం గుంపుల చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి ఒకరికొకరు శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీతా కార్మికునికి గాయాలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బొడిగ పాపయ్య సోమవారం ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుంచి పడటంతో గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. వెంటనే అతడిని హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

## సొంతగూటికి చేరిన జక్కుల

**-కండువా కప్పిన మంత్రి శ్రీధర్ బాబు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ టిబిజికెఎస్ సెక్రటరీ జక్కుల దామోదర్ రావు సోమవారం ఐఎన్టియుసి యూనియన్ లో చేరారు. ఈ మేరకు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కండువా కప్పి పార్టీ లో చేర్చుకున్నారు. గతంలో కాంగ్రెస్, ఐఎన్టియుసి పార్టీలో చురుకైన పాత్ర గా వ్యవహరించారు. సింగరేణి ఎన్నికల దృష్ట్యా సొంత గూటికి చేరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వొడితల ప్రణవ్

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు వీణవంక మండల కేంద్రానికి చెందిన దాసరపు కృష్ణ కాంత్ (కిట్టు) రాజమణి దంప తులను సోమవారం ఆశీర్వదించారు. ఆయన వెంట మండల నాయకులు నల్ల కొండల్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, సాహెబ్ హుస్సేన్, కర్ర రాంగోపాల్, నల్ల కొండల్ రెడ్డి, చిన్న రెడ్డి, రజాక్, కొర్ని ధర్మారెడ్డి, పోతరవేన సతీష్, కాదాసీ సునీల్, అన్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశంలో కార్యక్రమంలో ఎమ్మెల్యే విజ్జన్న

**సూర్య, ఓదెల**



ఓదెల మండలం కనగర్తి గ్రామంలో తెలంగాణ ఉద్యమకరుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కందుల సదాశివ్ నూతన గృహప్రవేశం సోమవారం రోజు జరిగింది. సదాశివ్ ఆహ్వానం మేరకు స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రామారావు కార్యక్రమ %శీ% లో పాల్గొని సదాశివకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్, పిట్టల రవికుమార్, రాజయ్య , శంకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందం అ"పూర్వం"ఆత్మీయ సమ్మేళనం

**సూర్య,కరీంనగర్ రూరల్**



సోమవారం కరీంనగర్ పట్టణ శివారులోని ఆర్. కే.ఫంక్షన్ హాల్ లో 2004-07 బ్యాచ్ డిగ్రీ చదివిన ఎస్.ఈ..ఎస్ కళాశాల విద్యార్థులు ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాటి కళాశాల ప్రిన్సిపల్ ఎన్. సదాశివ శర్మ పాల్గొన్నారు, సుమారుగా 19 సంవత్సరాల తర్వాత వారికి విద్యా బుద్ధులు నేర్పిన గురువులను గుర్తుంచుకొని, సాదరంగా అహ్వానించి వారిని పూలదండలు, శాలువాలతో సత్కరించి మేమొంటోలు అందజేయడం పట్ల పూర్వ విద్యార్థు లను ఆయన అభినందించారు. విద్యార్థులు ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేస్తూ ఉల్లాసంగా, ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమం లో అధ్యాపకులు సతీష్, జగన్నాథం, లాలయ్య, వేణు గోపాల్, సిద్దిరాములు, శ్రీనివాస్, రవి, కుమార్ మరియు కార్యనిర్వా హకులు ప్రభాకర్, సంపత్, అన్వర్, గణేష్, పద్మ, సుమతి, జ్యోతి, చంద్రకళ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయానికి 51,116 విరాళం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలో నూతనం గా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ అభివృద్ధి కి మాజీ గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి 51,116 రూపాయలు విరాళం అందించారు.ఈ విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ బోడిగే వెంకటేష్ గౌడ్ కు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటేశ్వర మణికంఠ ఆలయ అభివృద్ధిలో తాను భాగస్వామ్యం కావడం అదృష్టం గా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి,బత్తిని సంపత్ గౌడ్,స్వాములు గొల్లపెల్లి శ్రవణ్, ఉసికె శేషు,పిట్టల మల్లేశం, సత్యం,నాగరాజు, రాము, వడ్లకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గుట్టపై దత్తాత్రేయుని మొదటి రోజు పూజలు

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం వరదవెల్లి లో గుట్టపై స్వయంబుగా వెలసిన దత్తాత్రేయుని 43 వ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి మూడు రోజులపాటు జరిగే దత్త జయంతి ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా గుట్ట పైకి వెళ్లేందుకు నిర్వాహకులు రెండు బోట్లను ఏర్పాటు చేయగా వేములవాడ రూరల్ సి ఐ కృష్ణ కుమార్ అధ్వర్యంలో లో బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం గుట్టపై వేద పండితులు మొదటిరోజు పలు పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రత్నాకర్ శర్మ మాట్లాడుతూ దత్తాత్రేయగుట్టపై గత 400 ఏళ్ల క్రితం స్వయంగా వెలిచారని 41 సంవత్సరాల నుండి గుట్టపై దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు .గుట్ట జలాశయంలో మునిగి ఉండడంతో కేవలం జయంతి ఉత్సవాలకు గుట్ట పైకి రావడం జరుగుతుం దన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలలో మొదటి రోజు అఖండ దీపారాధన ,కలశ స్థాపన, ఏకాదశ రుద్రాభిషేకములు ,హారతి కార్యక్రమం,రెండవ రోజు మంగళవారం



అభిషేకాలు దత్త స్వామి జయంతి సందర్భంగా సామూహిక సత్య దత్త వ్రతములు ,గురుపూజ ,హారతి, బజన కార్యక్రమాలు ఉంటాయని, మూడోరోజు బుధవారం అభిషేకములు ,సత్య దత్త వ్రతాలు, హారతి, భజన కార్యక్రమాలు ఉంటాయని మూడు రోజుల పాటు భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారని తెలిపారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.మొదటి పలువురు ప్రముఖులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దత్త త్రేయున్ని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.





# సిరిసిల్లలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సమస్త మానవాళి జీవితాల్లో వెలుగులు నింపేందుకు క్రీస్తు ప్రభువు మానవ రూపం దాల్చిన రోజే ఈరోజు. ఈ రోజును పురస్కరిం చుకొని సిరిసిల్ల పట్టణంలో క్రిస్మస్ వేడుకలను అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించు కున్నారు.ఏ చర్చిలో చూసిన ప్రార్థనలతో కిటకిట లాడాయి. లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి.పలు చర్చిల్లో ప్రార్థనలు మిన్నంటాయి. స్థానిక చంద్రంపేటలో హార్మోన్ గాస్పల్ మినిస్ట్రీస్ చర్చ్ ఫాదర్ బ్రదర్ ఏసుదాస్,బి వై నగర్ రిజరక్షన్ లైఫ్ మినిస్ట్రీస్ బేతేస్థ బాప్టిస్ట్ చర్చ్ ఫాదర్ బ్రదర్ శ్యామ్ కల్వాల్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకోండ అరుణ రాఘవ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి ,తెరాస పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్ ,అతిథులుగా మాజీ





ఎంపీటీసీ సూర దేవరాజు హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి చంద్రశేఖర్ రావు సబండవర్గాల అభి వృద్ధిలో భాగంగా ముఖ్యంగా క్రైస్తవుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, అందులో భాగంగా క్రిస్టమస్ కానుకలు అందజేయడం క్రైస్తవ సోదరులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో విందును ఏర్పాటు చేయడం,విద్యా అవకాశాలను కల్పించడం,యువతకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఉపాధి కై లోన్ లు ఇవ్వడం వంటి ఎన్నో పథకాల ద్వారా వారి సేవలను అందించారు అన్నారు. దానిని కొనసాగింపుగా తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం ఈ సంవత్సరం కూడ క్రిస్టమస్ సందర్భంగా క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు ప్రభుత్వం తరఫున నూతన వస్త్రాల కానుకను విందును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఆ యేసు మనకు చూపించిన శాంతి,సత్యం,ప్రేమ, దయ,కరుణ,సేవ మొదలగు మంచి మార్గాల ద్వారా మానవ జీవితం ఉన్నత ప్రమాణాలతో సాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలలో క్రైస్తవ సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బియ్యం వితరణ చేసిన కల్లూరి రాజు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణం 36 వ వార్డు ప్రగతినగర్ కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పట్నం సక్కుభాయ్ ఇటీవల మరణించగా సోమవారం రోజున స్థానిక కౌన్సిలర్ కల్లూరి రాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, కొక్కుల నర్సయ్య, బొల్లి అంబదాస్,గోక లక్ష్మీరాజాం, కోడూరి మల్లేశం, గోక అశోక్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## లారీ డీ కొట్టడంతో బోల్తా కొట్టిన కారు తప్పిన ప్రమాదం

**సూర్య వేములవాడ టౌన్**

వేములవాడ మొదటి బైపాస్ ఎల్ఐసి ఆఫీస్ వద్ద రోడ్డు ప్రమాదం.కారును వెనుక నుండి లారీ డీ కొట్టడంతో డివైడర్ దాటి పల్టీ కొట్టిన కార్ కారు లో ప్రయాణిస్తున్న గంగాధరకూ చెందిన రామిడి జలపతి విజయలక్ష్మి దంపతులు సీట్ బెల్ట్ ధరించడంతో తప్పిన ప్రాణాపాయం ఊపిరి పీల్చుకొన్న స్థానికులు చిన్నపాటి గాయలతో బయట పడ్డ దంపతులు ఘటన స్థలానికి చేరుకున్న పట్టణ సి ఐ కరుణాకర్ సీట్ బెల్ట్ పెట్టుకోవడం వల్లే ప్రమాదం తప్పిందని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలను రక్షంచుకోవాలని మీడియా ముఖంగ తెలిపిన సి ఐ కరుణాకర్..

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన దండు సంజయ్, మామిడి పల్లి చెందిన లక్ష్మారెడ్డి ఇటీవల మృతి చెందగా సోమవారం వారి కుటుంబాలను ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే అది శ్రీనివాస్ పరామ ర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.వీరి వెంట సర్పంచ్ కొక్కుల భారత నర్సయ్య,కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా,జిల్లా కార్యదర్శి తాళ్ళపల్లి ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండలంలో క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్లు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రుద్రంగి మండల కేంద్రంలోని చర్చిలో క్రైస్తవ సోదరులు కేక్ కట్ చేసి ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకొని సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫాస్టర్లు మట్లాడుతూ శాంతి కోసం పరితపించిన వ్యక్తి ఏసు క్రీస్తు అనీ, ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ శాంతి కోసం నడవాలన్నారు. క్షమా గుణం చాలా గొప్పదనీ, ఒక వ్యక్తి హింసించినా తిరిగి వ్యక్తిని ప్రేమించాలని చెప్పింది ఏసుక్రీస్తన్నారు. ప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవరుచుకోవాలన్నారు. క్రిస్మస్ సందర్భంగా సర్పంచ్ తర్రె ప్రభలత- మనోహర్ నాయకులు క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్లు, క్రైస్తవ సోదరులు, మహిళలు పాల్గొన్నారు.




## వాజ్పేయి జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి 99వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఆడెపు రవీందర్, ప్రధానకార్యదర్శి కొండ నరేష్,గాజుల వేణు, ఉపాధ్యక్షులు ఉరగొండ రాజు, మోర శ్రీహరి, చొప్పదండి అంజన్న,గాజుల సదానందం, ఆదిపల్లి శ్రీనివాస్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుంకరి బాలకిష్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెల్లి వేణు, జిల్లా చేనేత సెల్ కన్వీనర్ తడక విజయ్,కో కన్వీనర్ ఇంజపురి మురళి, సుంచు ప్రకాష్, అంకారపు రాజు, మహెశుని అనిల్చొ,ప్పదండి శ్రీనివాస్, పోతు శ్రీనివాస్, మంచికట్ల బాస్కర్ తడుక భాను తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాజ్పేయి బిజెపి పార్టీని స్థాపించి అధికారంలోకి తెచ్చి అనేక సంస్కరణలు చేశారని బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు.

## తాళ్ళపల్లి మల్లన్న జాతర ఉత్సవాల్లో ఎంపిపి,నాయకులు పూజలు

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని తాళ్ళపల్లి గ్రామంలో గత3 రోజులుగా కొనసాగిన మల్లన్న జాతర ఉత్సవంలో ఎంపిపి ఉట్కూరి వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొని మల్లన్న దేవుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఆనంతరం ఆలయ కమిటీ పాలకవర్గం ఎంపిపి ని శాలువాతో సత్కరించి ఆలయ చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఐలయ్య యాదవ్, ఫ్యాక్స్ డైరెక్టర్ నారాయణ రెడ్డి, మానకొండూరు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిది పసుల వెంకట్,నాయకులు అన్నాడి రవీందర్ రెడ్డి,జిల్లా నాయకులు ఏలేటి మాధవరెడ్డి, కందికట్కూర్ మాజీ ఎంపీటీసీ యాస తిరుపతి, తాళ్ళపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు సింగిరెడ్డి మహేందర్ రెడ్డి, కళ్లెం వెంకట్ రెడ్డి, కడగండ్ల తిరుపతి,ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## గుండెపోటుతో విద్యార్థి మృతి

**- నిజామాబాదులో విషాదం**

**సూర్య కోనరావుపేట**



గుండెపోటుతో ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాదులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నిజామాబాద్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి శంకర్, సరితలకు యశ్వంత్, సుశాంత్ ఇద్దరు కుమారులు.చిన్న కుమారుడు తాళ్ళపల్లి సుశాంత్ (13) ముస్తాబాద్ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు.ఇటీవల ఇంటికీ వచ్చిన సుశాంత్ సోమవారం అస్వస్థతకు గురికాగా సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ కు తరలించారు. పరీక్షించిన వైద్యులు గుండె పోటుతో అప్పటికే మృతి చెందాడని తెలిపారన్నారు.చిన్నవయసులోనే కానరాని లోకాలకు వెళ్లిన కుమారుని మృతదేహం పై పడి తల్లితండ్రులు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ అరుణ, వైస్ ఎంపీపీ సుమలత లు కోరారు.

# సింగరేణిలో ఏడవ దఫా గుర్తింపు సంఘం ఎన్నికలకు రంగం సిద్ధం

**- 11 ఏరియా లు...84 పోలింగ్ కేంద్రాలు - 39,773 మంది ఉద్యోగులకు ఓటింగ్ హక్కు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఏడవ దఫా గుర్తింపు సంఘం ఎన్నికల కోసం సర్వం సిద్ధమైంది. ఈ నెల 27వ తేదీన(బుధవారం రోజు) కేంద్ర కార్మిక శాఖ వారి ఆధ్వర్యం లో రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఈ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం అన్ని ఏరియాల్లో 39,773 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సింగరేణిలో మొట్టమెదటి సారిగా 09.09.1998 న, చివరగా 05.10.2017న గుర్తింపు ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు ఏడో దఫా జరుగుతున్న గుర్తింపు ఎన్నికల ప్రక్రియలో మొత్తం 13 యూనియన్లు ఎన్నికల్లో పోటీ పడుతున్నాయి. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. కేంద్ర కార్మిక శాఖ గుర్తించిన విధంగా కంపెనీలోని 11 ఏరియాలలో 84 పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. కార్పొరేట్ ఏరియా-04, సింగరేణి భవన్ (హైదరాబాద్)-01, కొత్తగూడెం (రుద్రంపూర్) ఏరియా-06, ఇల్లందు ఏరియా-03, మణుగూరు ఏరియా-07, రామగుండం ఏరియా-1 లో 11, రామగుండం ఏరియా-2లో 06, రామగుండం ఏరియా 3 (అడ్రియాల కలుపుకుని)-06, భూపాలపల్లి ఏరియా-09, బెల్లంపల్లి ఏరియా-05, మందమర్రి ఏరియా-



11,శ్రీరాంపూర్ ఏరియా-15 కలుపుకుని మొత్తం 84 పోలింగ్ కేంద్రాలు కేటాయించారు. పోలింగ్ సిబ్బందిని, పోలీస్ సిబ్బందిని, కౌంటింగ్ సిబ్బందిని ఆరు జిల్లాల కలెక్టర్ల కార్యాలయం వారు ప్రతిపాదించిన రెవెన్యూ మరియు ఇతర ప్రభుత్వ శాఖల నుండి నియమించటం జరిగింది. తేది 23.12.2023 న పోలింగ్ సిబ్బందికి మరియు కౌంటింగ్ సిబ్బందికి కొత్తగూడెం, రామగుండం, మందమర్రి మరియు భూపాలపల్లి లలో (రీజియన్‌ల వారీగా) శిక్షణ తరగతులు నిర్వహించటం జరిగింది. ఈ శిక్షణా తరగతులను ఆయా జిల్లాలకు సంబందించిన ఆర్.డి.ఒ. స్థాయి అధికారి మరియు కేంద్ర కార్మిక శాఖ నుండి రీజినల్ లేబర్ కమిషనర్ (సెంట్రల్), అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్), (అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు) మరియు లేబర్ ఎన్ ఫోర్స్‌మెంట్ అధికారి (సెంట్రల్) నిర్వహించారు. ఈ నెల 27వ తేదీన ఎన్నికలను నిర్వహించేందుకు వీలుగా కేంద్ర కార్మిక శాఖకు సంబంధించిన అధికారులు మొత్తం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఇక ఆయా జిల్లా కలెక్టర్లు నియమించిన ఆర్.డి.ఒ స్థాయి అధికారులు, తహసీల్దారులు, తగినంత పోలీస్ సిబ్బంది కూడా కంపెనీ వ్యాప్తంగా ఆరు జిల్లాలలో జరుగుచున్న కార్మిక సంఘాల ఎన్నికలు సాఫీగా జరిగేలా చూసేందుకు సంసిద్ధంగా ఉన్నారు. సింగరేణి యాజమాన్యం అందరినీ సమన్వయం చేసుకుంటూ గుర్తింపు ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏరియాలలో ఏర్పాట్లను పూర్తి చేసింది. అన్ని పోలింగ్ కేంద్రాలలోను 27వ తేదీ బుధవారం ఉదయం 7.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గం.ల వరకు నిర్వహించే ఈ ఎన్నికల్లో ఎన్.సి.డబ్ల్యు.ఏ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.ప్రతి ఓటరు / ఉద్యోగి విధిగా తమ గుర్తింపు కార్డును (ఐడెంటిటీ శాశ్వత/తాత్కాలిక) వెంట తీసుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలి. గతంలో 6 దఫాలుగా ఎన్నికలు నిర్వహించిన విధంగానే ఈసారి కూడా శాంతియుత మరియు సుహృద్భావ వాతావరణంలో నిర్వహించటానికి గాను కార్మికులు, కార్మిక సంఘాలు, అధికారులు, ప్రభుత్వం పంపిన కేంద్ర కార్మిక శాఖ అధికారులు, రెవెన్యూ, పోలీస్ మరియు ప్రెస్ సిబ్బంది అందరూ సహకరించవలసినదిగా యాజమాన్యం విజ్ఞప్తి చేస్తున్నది.

# ఘనంగా నగర డిప్యూటీ మేయర్ దంపతుల పుట్టిన రోజు వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్ , నగర డిప్యూటీ మేయర్ చల్లస్వరూప రాణి-హరి శంకర్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని సోమవారం చల్ల హరిశంకర్ మీ కోసం కార్యాలయంలో చల్ల హరిశంకర్ దంపతులను పలువురు సన్మానించారు. రాంనగర్‌లోని శ్రీ రామా సహిత సత్యనారాయణ స్వామి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆలయ అర్చకులు ఆశీర్వదించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్ చల్ల హరి కృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానించిన వారిలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు ,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కరీంనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నగర బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు మీర్ సౌకత్ అలీ,ప్రధాన కార్యదర్శి వాజిద్ హుస్సేన్, కరీంనగర్ నియోజకవర్గ మైనార్టీ యువత అధ్యక్షులు నవాజ్ హుస్సేన్, బి.ఆర్.ఎస్. పార్టీ నగర యువత అధ్యక్షులు దీకొండ కుల్దీప్ వర్మ, ప్రధాన కార్యదర్శి సాయి కృష్ణ, పల్లవి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుల ఒడ్నాల రాజు తదితరులు బొకేలు అందించి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు

**- పాల్గొన్న ఎమ్మెల్యే గంగుల**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయా చర్చిలలో మత గురువులు, క్రైస్తవ సోదరులు గంగులకు ఘన స్వాగతం పలికారు. క్రైస్తవ మతగురువు ప్రత్యేక ప్రార్థనలతో ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఆదర్శనగర్ లోగల బ్లెస్సింగ్ గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చ్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరై... క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సందర్భంగా మతగు రువులు ఆశీర్వదించారు. అనంతరం మద గురువులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి సంబురాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గంగుల కమలాకర్ తోపాటు మేయర్ సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి, నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, అర్ష మల్లేషం, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్, క్రైస్తవ మతగురువు, క్రైస్తవులు, తదితరులు పాల్గొన్నారు.

**క్రిస్టియన్ కాలనీ**

కరీంనగరంలోని క్రిస్టియన్ కాలనీలో చర్చ్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మతగురువులు పుష్పగుచ్ఛం అందిస్తూ... ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు ఘనస్వాగతం పలికారు. అనంతరం చర్చ్ నిర్వహకులు ప్రత్యేక ప్రార్థనలతో గంగులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గంగులతోపాటు మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్, గందె మహేష్, క్రైస్తవ మతగురువులు, క్రైస్తవులు, తదితరులు పాల్గొన్నారు.

**ఇరుకుల్ల క్రిస్మస్**

కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్ల గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇరుకుల్లలోని బేతేలు ప్రార్థనా మందిరంలో జరిగిన క్రిస్మస్ ఉత్సవాలకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరయ్యారు. క్రిస్మస్ పండుగ... ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండుగ అని... ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. అన్నీ మతాలు కలిసి జరుపుకుంటాయని చెప్పారు. ఏసు ప్రభువు ప్రపంచ శాంతిని కోరున్న వ్యక్తి అని గుర్తుచేశారు. క్రైస్తవులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గంగులతోపాటు ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, దుర్షెడ్ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి సర్వర్, జువాడి రాజేశ్వరరావు, పాస్టర్ లక్ష్మణ్, ఏసు, చేగుర్థి ఎంపిటీసీ స్వరూప-మోహన్, బీఆర్ఎస్ నాయకులు కోరుకంటి వేణుమాధవ్ రావు, బుర్ర రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# నేను నిస్వార్థంగా పనిచేసిన అయినా ఓడించారు

**- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ - రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నేను నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేస్తున్నా. ఎక్కడా అవినీతికి పాల్పడలేదు. నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ పోరాడుతున్నా. హిందూ ధర్మం కోసం పనిచేస్తున్నా. అయినా నన్ను ఓడించారు. దీనికి కారణమెవరో హిందువులంతా ఆలోచించాలి. వచ్చే ఎన్నికల్లో హిందూ సంఘటిత శక్తిని చాటండి అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రజలను కోరారు. సోమవారం కరీంనగర్‌లోని వైశ్య భవన్‌లో జరిగిన ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్ష, కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ హాజరై ప్రసంగిం చారు. ఆర్యవైశ్య సంఘం నాయకులుగా ఎన్నికైన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికా రంలోకి వస్తే ఆర్యవైశ్య



కార్పొరేషన్ ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చాను. కానీ అధికారంలోకి రాలేకపోయాం. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా. వెంటనే ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి. ఎందుకంటే ఆర్యవైశ్యుల్లో ఎంతో మంది పేదలున్నారు. వారికి ఆర్థికంగా, విద్యాపరంగా చేయూత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, అట్టడుగు వర్గాలతోపాటు అగ్రవర్ణాల్లో పేదల అభ్యున్నతి గురించి కూడా నిరంతరం ఆలోచించే ప్రభుత్వం మోదీదే. అందులో భాగంగానే అగ్ర కులాల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించి అమలు చేస్తున్నారు అని అన్నారు. భారత మాజీ ప్రధానమంత్రి, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ లోని 59వ డివిజన్ లో స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో మార్వాడీ యువ మంచ్ ఆధర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీలను తిలకించారు. క్రికెట్ ఆటగాళ్లను వెన్ను తట్టి ప్రోత్సహించారు. యువతలో క్రీడా శక్తిని వెలికితీసేందుకు క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం యువకులతో కలిసి బండి సంజయ్ స్వయంగా కాసేపు క్రికెట్ ఆడి ఆటగాళ్లను ఉత్సాహపరిచడం గమనార్హం. అనంతరం విజేతలకు స్వయంగా బహుమతులు ప్రదానం చేశారు.

# ఆయకట్టు చివరి వరకు సాగునీరు అందిస్తాం

**- నాయకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తా. - గంగారం గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటా. - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఆయకట్టు చివరి వరకు సాగునీరు అందిస్తామని రైతులెవ్వరు అధైర్య పడవద్దని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచిన తర్వాత మొట్టమొదటిసారిగా కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు స్థానిక కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం భారీ మెజారిటీతో గెలిచిన విజయ రమణారావు కాంగ్రెస్ నాయ కులు, గ్రామస్తులు, పూలమాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో నన్ను ఆదరించి గ్రామంలో అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించినందుకు గ్రామస్తులందరికీ



ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మీ నాయకుడిగా కాదు సేవకుడిగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పనిచేస్తానన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో తన పదవి కాలం గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. 30 రోజులు కష్టపడి నా విజయం కోసం కృషి చేసిన గ్రామస్తులకు రాబోయే 60 నెలల్లో అందుబాటులో ఉండి సేవలందిస్తాన న్నారు. యాసంగి పంటలో కాల్వ శ్రీరాంపూర్, ఓదెల, మండలాల చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని రైతులెవరు అధైర్య పడవద్దన్నారు. చివరి ఆయకట్టుకు నీరు అందించడం కోసం ఎస్సారెస్పీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించా మని, వార బందు కాకుండా 12 రోజులు నిరవధికంగా సాగునీరు అందించాలని అధికారు లకు సూచించినట్లు ఆయన తెలిపారు. మంగళవారం సాయంత్రం వరకు సాగునీరు అందుతుందని రైతులు సాగుకు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, నాయకులు ఈద సత్యనారాయణ రెడ్డి, బాల సమ్మయ్య, గుడ్ల సంపత్,మేడి అశోక్ గౌడ్, నేదురు రమేష్ (బద్రి), కాల్వ వేమారెడ్డి, రేకుల రఘు, ముస్కు మధుకర్, రాన వేన రవి ,అనుముల రాజిరెడ్డి, గుడ్ల శ్రీనివాస్, ముస్కు కొండయ్య, ముష్కే కిరణ్ , రాన వేన రామస్వామి, ఆవుల రామన్న, తగరపు రమేష్, మేడిద సంపత్, మల్లారెడ్డి, రాజమల్లు, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**- కొలిమి వెంకటస్వామి**

**సూర్య, శంకరపట్నం**

జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కరించాలని సామాజిక కార్యకర్త కొరిమి వెంకటస్వామి కోరారు. శంకరపట్నం మండలం కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు ప్రాణాలకు తెగించి పోరాడినారని పేర్కొన్నారు. తెలంగాణ కోసం పోరాడిన జర్నలిస్టులకు నామిటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని ఆయన కోరారు. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఒక్క జర్నలిస్టును 300 గజాల ఇంటి స్థలం కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పోరాడిన ప్రతి జర్నలిస్టులను స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



తెలంగాణ ఉద్యమకారుల మీద ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమంగా నమోదైన కేసులను ఎత్తివేయాలని ఆయన అభ్యర్థించారు. జర్నలిస్టుల కుటుంబానికి 20 లక్షల వరకు అన్ని కార్పోరేట్ హాస్పటల్లో సౌకర్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల పిల్లల చదువుకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందించాలని ఆయన కోరారు. విశ్రాంతి జర్నలిస్టులకు నెలకు 5000 ల గౌరవ వేతనం ఇవ్వాలని ఆయన కోరారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు విలేకరుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబించినాడని వెంకటస్వామి విమర్శించారు. జర్నలిస్టుల ఇండ్ల సమస్యల కొరకు స్థలాల కోసం పదేళ్లుగా పోరాటం చేస్తుంటే పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. 9 ఏళ్లుగా జర్నలిస్టుల సంక్షేమాన్ని పూర్తిగా కేసిఆర్ విస్మరించారని ఆయన పేర్కొన్నారు. తమ సమస్యలను సానుకూలంగా స్పందించి జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని కొత్త మార్కెట్ సమీపాన భే దాస చర్చిలో అశోక్ పాస్టర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథిగా హుజురాబాద్ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రణవ్ పాల్గొన్నారు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో క్రిస్మస్ పండుగను ఒకటినే ప్రతి కుటుంబంలో జరుపుకుంటారు. తెలిపారు చిన్నపిల్లల నుండి పెద్దవాళ్ల వరకు ఎంతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని కోరారు. క్రిస్మస్ పండుగ అంటే నాకు చాలా ఇష్టం.ఆని చెప్పారు క్రైస్తవులకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు వుంటుందని అందరి సమక్షంలో క్రిస్మస్ వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషం వుంది..అని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్స్ ఇంఛార్జి ఓడోతల ప్రణవ్ అన్నారు. కౌన్సిలర్ పోనగంటి మల్లయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు


**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లాలో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. తెల్లవారు జాము నుండే చర్చిలకు చేరుకున్న క్రైస్తవులు ప్రార్తనలు చేసి కీర్తనలు పాడారు. పట్టణంలోని సి ఎస్ ఐ, యేసు రక్తం, హెబ్రోసు ప్రార్తనా మందిరం, బేతస్త, తదితర చర్చిల్లో విశ్వాసులు అధిక సంఖ్యలో తరలి వచ్చి ప్రార్తనలు చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చర్చిల వద్ద కేకు కోసి స్వీట్లు పంపిణీ చేశారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## రక్తదానం చేసిన యువకులు

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణానికి చెందిన రవి రాజ్ (V3 న్యూస్ రిపోర్టర్)కి అత్యవసర చికిత్స నిమిత్తం సోమవారం రక్తదానం చేసిన యువకులు. రవి రాజ్ అత్యవసర చికిత్స నిమిత్తం కరీంనగర్ పట్టణంలోని చల్మేడా ఆనందరావు హాస్పిటల్ లో చేరగా తనకు ఆపరేషన్ నిమిత్తం ఓ నెగిటివ్ రక్తం మూడు యూనిట్లు అవసరమని డాక్టర్ చెప్పడంతో పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్స్ కోసం ఎంత ప్రయత్నం చేసినా డోనర్స్ దొరకక పోవడంతో హాస్పిటల్ నుండి తిరిగి ఇంటికి వచ్చారు. కానీ పట్టణంలోని పేషెంట్ కుటుంబ సభ్యులు, మిత్రులు డోనర్స్ కోసం వెతుకుతు ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఉదయ్ కుమార్ ని సంప్రదించగా పట్టణానికి చెందిన అధ్యా ప్లే జోన్ నిర్వాహకుడు బండారి కరుణాకర్, సాఫ్ట్ వేర్ ఉద్యోగి శ్రీరామ్ ప్రశాంత్, గాజులపేట యువసేన యూత్ సభ్యుడు మదస్తూ శశి కుమార్ గౌడ్ లకి సమాచారం తెలుపగా,వెంటనే స్పందించి పట్టణం నుండి కరీంనగర్ వెళ్లి రక్తం ఇచ్చారు. కరుణాకర్, ప్రశాంత్ ఇప్పటి వరకు మెట్ పల్లి, జగిత్యాల, నిజామాబాద్, కరీంనగర్ ప్రాంతాలలో చాలాసార్లు రక్త దానం చేశామని అని తెలిపారు. శశి కుమార్ మొదటిసారి రక్తదానం చెయ్యడం అనందంగా ఉందని అన్నారు.

## వీణవంక మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంతో పాటు మండలములోని ఘన్ముక్కల, ఎలబాక, మామిడాలపల్లి, చల్లూరు, నర్సింగాపూర్, బేతిగల్ తో పాటు పలు గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఘన్ముక్కులలో షారోన్ ప్రార్థన మందిరంలో పాస్టర్ బండి రామ లింగా రెడ్డి, సంఘస్తుల ఆధ్వర్యంలో ఎంపీటీసీ నాగిడి సంజీవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హాజరైన సంఘస్తులకు 500 మందికి చీరలు, 300 మందికి టవల్స్, లుంగీలు పంపిణీ చేశారు. కాగా మిగతా గ్రామాల్లోని ఆయ్యావార్ల గీతాలాపనతో ప్రార్థన మందిరాలలో కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రామలింగారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కట్కూరి మధుసూధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కొంరయ్య, రాజిరెడ్డి, బత్తుల రాజేశ్వరి, వరికుప్పుల అంజయ్య, విజయ్, ఓర్సు వినోద్, రాజయ్య, సమ్మయ్య, సత్యనారాయణ, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెట్‌పల్లికి చేరుకున్న అయోధ్య రాముని అక్షింతలు

**సూర్య, మెట్ పల్లి టౌన్**



అయోధ్య శ్రీరామ మందిరం నుండి పూజ చేసిన అక్షింతలు పట్టణంలోని వెంకటేశ్వర దేవాల యం కి సోమవారం ఉదయం వచ్చాయి. ఇట్టి అక్షింతలను వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి ఊరేగింపుగా భజనలు, నృత్యాలు చేస్తూ అత్యంత ఆనంద ఉత్సాహాలతో, హనుమాన్ చాలీసా పారాయణం చేస్తూ ఊరేగింపుగా కోదండ రామాలయం వరకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమాన్ని అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని విహెచ్పి జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారాం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అక్షింతలను జనవరి ఒకటి నుండి పదిహేను వరకు ప్రతి ఇంటింటికి వితరణ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. జనవరి ఇరవై రెండునా అయోధ్యలోని శ్రీ సీతారామ చంద్ర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి ప్రఖండ కార్యదర్శి మర్రి భాస్కర్, నగర కార్యదర్శి వేములవాడ రాజశేఖర్, మదన్ పంతులు, గుండు ప్రభాకర్, గోల్కొండ నాగరాజ్, మామిడాల శివ, బెజ్జారపు మురళి ద్విజెంద్ర తదితర రామ భక్తులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో బైక్‌కు నిప్పంటించిన యువకులు

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి మద్యం మత్తులో యువకులు బైక్ లో పెట్రోల్ తీయబోయి ప్రమాదవశాత్తు నిప్పంటుకొని బైకును దగ్ధం చేసిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రాచపల్లి గ్రామానికి చెందిన బొడ్డు రామ్ చరణ్ ఆదివారం రాత్రి ముప్పిడి రాజు కు చెందిన బైక్ లోని పెట్రోల్ ని దొంగిలించబోయి బాటిల్ నిండిందా లేదా చూడడానికి లైటర్ను వెలిగించగా వెంటనే పెట్రోలు కు నిప్పంటుకొని బైకు దగ్ధమైంది. ఈ ఘటనలో పెట్రోల్ తీస్తున్న రామ్ చరణ్ కు నిప్పంటుకొని తీవ్ర గాయాల పాలైనాడు. వెంటనే అప్రమత్తమైన అతని స్నేహితులు బండ రాకేష్, వెంకటేశ్ లు 108 వాహనానికి ఫోన్ చేసి అది వచ్చిన తర్వాత అతన్ని హుటాహుటిన ఎంజీఎం కు తరలించారు. సంఘటన జరిగిన తెల్లవారు జామున పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తి వివరాలు తెలిసిన తర్వాతనే నిందితులపై చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**- కుల మతాలకు అతీతం క్రిస్మస్ పండుగ**

**సూర్య వేములవాడ టౌన్**



కుల మతాలకు అతీతం క్రిస్మస్ పండుగ అని ఈ పండుగ ప్రతీ ఇంట్లో సంతోషాన్ని నింపి ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడ పట్టణం లోని తిప్పపూర్ చర్చి లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ క్రిస్మస్ పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని ఆ యేసు ప్రభు అందరికి ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు.ప్రార్థన మందిరం లో క్రిస్మస్ వేడుకలకు హాజరై క్రిస్టియన్ సోదరా సోదరి మణులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు..ఈ వేడుకల్లో కౌన్సిలర్ జోగిన్ శంకర్ అక్కనపల్లి నరేష్ పాస్టర్ సామ్ కల్వలా మహేష్ ప్రకాష్ నవీన్ శ్యాంప్రసాద్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సూర్యఎండపల్లి**



మండలంలోని కొత్తపేట గ్రామంలో క్రిస్మస్ వేడుకలు గ్రామస్థుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ వేడుకలకు మండల బీఆర్ఎస్ నాయకులు జీరెడ్డి మహేం దర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపి ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేశారు. పడకల్ గ్రామంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి అహింస సేవాతత్పరత, క్షమాగుణం, దాతృత్వం ఏసుక్రీస్తు బోధనలనీ, ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు ఆదర్శంగా తీసుకో వాలని సూచించారు. క్రిస్మస్ పర్వదినాన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు రెడ్డి మహేందర్ రెడ్డికి క్రిస్టియన్ సోదరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ అనంతరావు, అసాది సాగర్, దుర్గం రవి రామస్వామి బక్కయ్య చంద్రయ్య శారద లత పాల్గొన్నారు.

## క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**- క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు ఎంపిపి.**

**సూర్య,ఇల్లంతకుంట.**



క్రైస్తవ సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపిపి ఉట్కూరి వెంకటరమణారెడ్డి అన్నారు .సోమ వారం క్రిస్మస్ పర్వదిన వేడుకల్లో భాగంగా మండలంలోని జోవారిపేట చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో ఎంపిపి పాల్గొని కేక్ కట్ చేశారు.అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నీ మతాలను గౌరవిస్తుందని, క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ శాంతిని కోరుకుంటూ అందరం ఒకేలా కలిసి మెలిసి వుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అన్నాడి కరుణ-రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎర్ర భూపతి, వార్డు సభ్యులు స్వర్ణలత-స్వామి , పాస్టర్ ,మాల సంఘం అధ్యక్షులు దామెర కరుణాకర్,మాల సంఘం ప్రధాన కార్యదర్శి అనుమాండ్ల స్వామి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారులతో సమావేశమైన ఎన్నికల అధికారులు

**సూర్య-గోదావరిఖని:**



సింగరేణిలో జరగబోయే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నిర్వహణపై సోమ వారం సాయంత్రం ఎన్నికల అధికారులు డి.శ్రీనివాసులు, ఎస్.సంపత్ స్థానిక సింగరేణి అధికారులతో సమావేశం అయ్యారు. ఈ మేరకు రామగుండం, బెల్లంపల్లి ఏరియాలకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించారు. మొదటగా స్థానిక ఇల్లందు గెస్ట్ హౌస్ కు వచ్చిన డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.శ్రీనివాసులు, రామగుండం, బెల్లంపల్లి రీజియన్ ఎన్నికల అధికారి ఎస్.సంపత్ కుమార్ కు అర్జీ-1 ఏరియా జిఎం చింతల శ్రీనివాసు పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యూనియన్ ఎన్నికలకు సంబందించి ఎలక్షన్ ఓటింగ్, బూత్ లలో చేపట్టవలసిన ఏర్పాట్లు, సౌకర్యాలు, భద్రత, తదితర అంశాల పై సుదీర్ఘంగా చర్చించారు. అదే విధంగా ఎన్నికల లెక్కింపుకు సంబందించిన ఏర్పాట్ల పై కూడా చర్చించారు. ఇంకా ఈ సమావేశంలో ఎస్.ఓ.టు జిఎం ఎం.రామ్ మోహన్, ఏజీఎం (పర్సనల్) లక్ష్మి నారాయణ, ఏజీఎం(ఐఈడి)ఆంజనేయులు, పర్సనల్ మేనేజర్ కిరణ్ కుమార్, నరేన్ చక్రవర్తి, సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# యూపీ సర్కారు ప్రతిపాదన హర్షనీయం

**సూర్య జగిత్యాల**

వృద్దాప్యంలో బిడ్డల నిరాదరణకు గురువతున్న తల్లిదండ్రులకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఊరట కల్పించే ప్రతిపాదన చేయడం పట్ల తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.జిల్లా కేంద్రం లోని అస్సోసియేషన్ కార్యాల యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్టియన్ సీనియర్ సిటీజేన్స్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హరి ఆశోక్ కుమార్ యూపీ ప్రభుత్వ ప్రతిపాదన పై విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొద్ది రోజుల్లోనే ప్రజల ఆదరణను చూరగొంటున్న తరుణంలో సీనియర్ సిటీజేన్స్ కోసం వయోధికుల రక్షణ చట్టంలో ప్రయోజనకర సవరణలు చేస్తారని తమ అస్సోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహ రావు ఆధ్వర్యంలో ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రదాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాతం,కోశాధికారి వెలుముల ప్రకాష్,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,పి.సి.హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకూబ్, సంయుక్త కార్యదర్శి బోబ్బాటి కరుణ,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,రాయికల్ అధ్యక్షుడు సాయన్న,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,పట్టణ అధ్యక్షుడు సతీశ్ రాజు,కార్యదర్శి కిషన్,విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.